Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, THURSDAY, 18-6-42 * No. 79

315389

నూతనోద్యమము - మహాత్ముని వివరణ

బ్రిటను యుద్ధవ్యయం

దినానికి 120 లక్షల పౌనులు

నూరుకోట్ల పౌనులు ఋణముచేయ కామన్స్ ఆమోదము

లండన్, జూను 17:—

18 నిమిషములు మాత్రము చర్చజరిగిన తరువాత కామన్సుసభవారు నేడు యుద్ధఖర్చుకై మరి 100 కోట్ల పౌండ్ల ద్రవ్యమును మంజూరుచేసిరి. ఈ ధనము ప్రభుత్వమువారికి కావలెనని కోరుచు ఖజానా శాఖామంత్రి సర్ కింగ్స్‌లీవుడ్ గారీ క్రిందివిధముగా చెప్పి:—

ఇప్పుడు బ్రిటెను యుద్ధఖర్చు వారమునకు 8,42,50,000 పౌండ్లు. గత మార్చిలో సభవారు మంజూరుచేసిన 100 కోట్ల పౌండ్లు రాబోవువారముతో వ్యయమగునని నిష్పుడు కోరుచున్న ధనము సెప్టెంబరువరకు సరిపోవును. ఈ ధనముతో మహాయుద్ధప్రారంభమునుండి యనంతరవరకు పార్లమెంటువారు యుద్ధమునకై 1005 కోట్ల పౌండ్లు మంజూరుచేసియున్నారు.

దినానికి 120 లక్షలు

ఇటీవల యుద్ధమునకు రోజుకు 1 కోటి 20 లక్షలు ఖర్చగుచున్నది. యోధులకు సప్లయి సర్వీసులకు యిప్పుడు రోజుకు నికరముగా 97 లక్షల పౌండ్లగుచున్నది. గతమార్చిలో ప్రకటించియుండిన ఖర్చుకంటె యిపుడు ఖర్చు 50 లక్షలు తగ్గినదికాని 3 నెలలక్రితము యోధులకు, సప్లయి సర్వీసులకు యెంత ఖర్చగుచుండెనో యిప్పుడుగూడ అంతే ఖర్చగుచున్నది. బ్రిటిషు యుద్ధప్రయత్నము మెంతదీక్షతో జరుగుచున్నదో ఈ ఖర్చులవలన తెలియగలదు.

ఇంతద్రవ్యం ఏయుద్ధంలోను వ్యయంకాలేదు

గత యుద్ధముకంటె ఈ యుద్ధములో నిదివరకే పార్లమెంటువారు 80 కోట్ల పౌండ్లు హెచ్చుగా మంజూరుచేసియున్నారు. ఈ యుద్ధములో నిప్పటికి మనము 860 కోట్ల పౌండ్లు ఖర్చుపెట్టియున్నాము. ఇంత ద్రవ్యము ఏ యుద్ధములోను వ్యయముకాలేదు. కాని ఈ ఖర్చులవలన మన కెంతమాత్రము నిరుత్సాహము కలుగదు. ఎంత ఖర్చయినను చేయుటకు మనము సంశయింపము. మన ప్రజలదివరకెంత భారముకో తలదాల్చిరి. విజయము కలుగువరకు సర్వశక్తులు వినియోగించు నిశ్చయభావమునకు ఈ గ్రాంటు మరియొక నిదర్శనమైయున్నది.

ఈ ద్రవ్యము మంజూరుచేయుటకు లేబర్ పార్టీ, కాన్సర్వేటివ్ పార్టీల సభ్యులు సమ్మతించిరి. 18 నిమిషములలో సభవారు వోటు లేకుండ ద్రవ్యమును మంజూరుచేసిరి.

లిబియాలో యుద్ధవేగము తగ్గెను

ఎల్ ఆదెము, ముఖ్య యుద్ధరంగ మగును

సిడిరెజెనువద్ద జర్మనులు తరిమివేయబడిరి

కైరో, జూను 17:—

టోబ్రూకు దాటినతర్వాత 10 మైళ్ళ పైరృతిదిక్కునున్న సిడిరెజెనువద్ద జర్మను సేన పలిపిన దాడిని వెనుకకు తిరుగగొట్టినట్లు బ్రిటిషుప్రకటన తెలుపుచున్నది. టోబ్రూకుకు రక్షణగానున్న ఆక్రోమా, ఎల్ ఏదెములు బ్రిటిషువశమందున్నవి. ఆక్రోమామీద మరల మంత యుద్ధము జర్మనుసేన విజృంభించెనుగాని చివరకు ప్రాణముబిసిగి వెడలిపోయెను. ఎల్ ఏదెము సమీపమున జర్మనుసేనలున్నను ఎల్ ఏదెమును పట్టుకొనుప్రయత్నము చేయలేదు."అని ప్రకటనలో గలదు.

ఆక్రోమా, టోబ్రూకుకు పశ్చిమమున నున్నది. ఎల్ ఏదెము టోబ్రూకుకు దక్షిణముగా నున్నది.

ఎల్ ఏదెమ్ ముఖ్య యుద్ధరంగముగా మారవచ్చును.

యుద్ధపువడి తగ్గుట

లిబియాలో నిన్న యుద్ధపువడి తగ్గినదని చెప్పవచ్చును.

బ్రిటిషుసేనకు లోటులేదు

జర్మను లెంతసేనను తీసికొనివచ్చినను అంతకు సరిపోవు సేనను బ్రిటిషువారు తీసికొనిరాగలరు.

బ్రిటను గస్తీనావ

మధ్యధరాసముద్రములో ఒక బ్రిటను గస్తీనావలోని దృశ్యము

ఖార్కోవురంగంలో జర్మనులశక్తి తగ్గుచున్నది

జర్మనులగర్షిషప్రయత్నము విఫలమయ్యెను

సెబాస్టపూలువద్ద రషియనుసేనకన్న ఐదింతల జర్మనుసేన

దుర్గద్వారములవద్ద పోరాటము జరుగుచున్నది

మాస్కో, జూన్ 17:—

"ఖార్కోవురంగములో జర్మనుసేనలు చేసిన గర్షిష్ఠప్రయత్నము విఫలమైనది. ఎంతనష్టమునైనను ఓర్చి జర్మనులు వెడ్డసేనను టాంకుదళములను ఇంకను దాడులు సలుపునిమిత్తం పంపుచున్నారుగాని ప్రప్రథమమునన్న శక్తివిజృంభణములు తగ్గిపోయినవి" అని రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాయుచున్నాడు.

సెబాస్టపూలు రంగములో సెబాస్టపూలు దుర్గద్వారములవద్ద మహాయుద్ధము జరుగుచున్నది. ఇచ్చట రషియనుసేనకన్న జర్మనుసేన ఐదింతలైనప్పటికిని, రషియను సేన వెనదీయుటలేదు.

ఖార్కోవురంగము

మాస్కో, జూన్ 17:—

ఖార్కోవు రంగములో రషియనులు ఆకస్మికముగా తిరుగుదాడులుసలిపి కొన్ని స్థలములను ఆక్రమించి అచ్చట స్థిరపడుచున్నారు.

జర్మను దాడులు

అనేకటాంకుల సహాయముతో జర్మను కాల్బలములు దాడులుగావించెను గాని రషియనుసేనలు స్థయిర్యముతో నిలిచి వాటిని నిలువరించెను. జర్మనులకు కలిగిన నష్టము చాలా అధికము.

ఎంతబలము ఉపయోగించినను జర్మను దాడులు విఫలమగుచున్నవి. కనుక రషియనుల ఆక్రమణమునందున్న స్థలములలో వారుజొరబడగలుగుటలేదు. రషియను తిరుగుదాడులు సఫలమై రషియనులు జర్మను ఆక్రమిత ప్రదేశములలో ప్రవేశించి ముందుకు పోవుచున్నారు.

ఆశాభంగకరమగు ఫలితం

అఖండ విజయము చూరగొనవచ్చునని పేరాసతో జర్మనులు ఇటీవల ఖార్కోవు రంగములో మరల యుద్ధము ప్రారంభించి పెద్ద యెత్తున దాడి జరుపుట కుపక్రమించిరి. కాని ఫలితముపైన తెలిపిన విధముగా చాలా ఆశాభంగకరముగా నున్నది.

విపరీతమగు జర్మను సైనికనష్టమువల్లరషియను తిరుగుదాడుల కిప్పుడు మంచి అవకాశము చిక్కినది.

ముఖ్యమగు కొండలు రషియను వశమందున్నవి

ఈ రంగములో డాన్టెట్సు నదిని దాటుటకు నిలుచోటనున్న కొండలను జర్మనులు స్వాధీనపరచుకొనుటకు విశ్వప్రయత్నమొనరించిరి గాని యత్న సాఫల్యము గాంచలేదు. జర్మను ఫిరంగుల ధాటికి రషియనులు చలించలేదు.

సెబాస్టపూలు రంగము

మాస్కో, జూను 17:—

సెబాస్టపూలు రంగంలో సెబాస్టపూలు దుర్గద్వారములవద్ద భయంకరమగు యుద్ధము సాగుచున్నట్లు రషియనురేడియో ప్రకటించెను. దుర్గమును ప్రవేశింపకుండ జర్మనులను రషియనులు ఆటంకపరచుచున్నారు.

నిన్న పగలు నాలుగుసార్లు రాత్రి రెండుసార్లు బలమైన జర్మనుసేనలను ఇచ్చట మరలించినట్లు రషియను ప్రకటనలో కలదు. రాత్రియంతయు యుద్ధము సాగుచుండెను. జర్మనులను తరిమివేయుటకై చివ్వరకు రషియనులు పలిపిన తిరుగుదాడి ఫలవంతమైనది. ఈ తిరుగుదాడిని చెదరగొట్టుటకు జర్మనులు మానములు శాంబులు కురిసించెనుగాని ప్రయోజనము లేకపోయెను. జర్మనులుండిన కందకములను రషియనులు తిరిగి వశపరచుకొనిరి. జర్మనుటాంకు లనేకము దగ్ధమగుచు భీకర దృశ్యముగా నుండెను.

ఇచ్చటి జర్మనుసేనాని యాపత్తు జర్మను సేనను దుర్గమును పట్టుకొనుటకు ఉపయోగించుచున్నాడు. సేనపోవుమార్గమును సరిచేయు జర్మనుసిబ్బంది నిరంతరము పని చేయుచున్నది.

సెబాస్టపూలు ప్రజల కష్టములు

ఈ నెల ప్రారంభమునుండి సెబాస్టపూలు ప్రజలు విమానాశ్రయములలోను నేలగదులలోను నివాసము చేయుచున్నారు. రషియను సేనకుకావలసిన వంటయథేచ్ఛముగా జరుగుచున్నది.

సెబాస్టపూలు దుర్గమునుండి ఫిరంగులు ప్రేల్చుచున్న రషియనుసైనికులు పూర్వపు రషియనువీరుల ప్రతిధ్వని నిలువజెట్టుచున్నారనియు, 74 టాంకులను రెప్పపాటుకాలములో జాళనము చేసిరనియు, జాలను జర్మను కాల్బలపటాలములు నామరూపములు లేకుండ పోయినవనియు రషియనురేడియో చాటెను.

రుమేనియనుల సహాయముతో జర్మనులు ఒక ముఖ్యమైన కొండను పట్టుకొనుటకు విశేషప్రయత్నము తీసికొనిరి. కాని విపరీతనష్టమునకు లోనై వెనుకకు తిరిగిపోయిరి.

సెబాస్టపూలు దుర్గముయొక్క విశేషము

సెబాస్టపూలు దుర్గమువంటి అభేద్యమగు కోట ప్రపంచములో ఎచ్చటను లేదు. ఎచ్చటను అటువంటికోట తమకు కనుపించలేదని జర్మనుసైనికులు చెప్పుచున్నారు అని ఒక జర్మనుపత్రిక వ్రాసినది.

ఇతర రంగములు

మాస్కో, జూను 17:—

కాలినిను రంగములో ఒకజర్మను సైనిక దివిజనుకు కేంద్రస్థానమగు బోల్షయాడోబోవిట్జ్ గ్రామమును రషియనులు వశపరచుకొని జర్మనులను తరిమివేసిరి. 300 జర్మనులు మరణించిరి. 400 మంది గాయపడిరి. ఈ గ్రామమును మరల పట్టుకొనుటకు జర్మను సేన ముందుకు వచ్చినగాని చేతకాక వెడలిపోయెను.

బ్రియాన్స్క్ రంగములో జర్మనులు నాటిన మందుగనులను తొలగించుకొని ముందుకుపోయి రషియనులు ఒకకొండను స్వాధీనపరచుకొనిరి.

ఇజ్యూమ్ సరస్సుదగ్గర రషియనుసేనకు చాటుమాటున యుద్ధముజరుపు రషియను సైనికులు సహాయముచేయుచున్నారు.

లెనిన్గ్రాడురంగములో కొలదిపోరాటం మాత్రమే జరిగినను జర్మనునష్టమెక్కువ.

ఉత్తరరంగములో కరేలియాలో ఫిన్లాండుసేనల పురోగమనప్రవాహమును రషియనుసేనలు ఆపివేసెను. ఆర్కటిక్ ప్రాంతంలో రషియనుసేనల పురోగమనము నకు మరల అవకాశ మేర్పడినది."

బ్రిటిష్‌వారు భారతదేశం వదలిపోయిన!

అహింస ఆయుధముతో భారతీయులు దేశమును సంరక్షించుకొనెదరు

అమెరికా పత్రికల ప్రతినిధుల ప్రశ్నలకు మహాత్ముని జవాబు



భారతదేశము నుండి బ్రిటిష్‌వారు వెడలిపోవలెనని మహాత్ముడు గావించుచున్న ప్రచారముగురించి ఇరువురు అమెరికా పత్రికల ప్రతినిధులు సందర్శించి సంభాషింపగ మహాత్ముడు ఇట్లు చెప్పెను:—

ఒకనాడు వేకువజామున శుభముహూర్తంలో నాకు ఒక ఆలోచన తట్టింది. బ్రిటిష్‌వారిని ఈలాగు కోరాలెఅని నేను సంకల్పించుకొన్నాను:—

"బ్రిటిషు సోదరులారా! మీపుణ్యమా అని మీరు భారతదేశమును వదలివెయ్యండి మేము మళ్లీ స్వాతంత్ర్యపు గాలిని హాయిగా పీలుస్తాము. ఈ కపట నాటకం యెప్పుడు తొలగిపోతుందా! అని నేను వేయిదేవుళ్లకు మొక్కుకుంటూవున్నాను.

మానవులకు స్వేచ్ఛయిస్తే వారికి పూపిరి ఆడలేదట వారు వుక్కిరి బిక్కిరి అయినారట. అలాగే మీరు మాకు స్వాతంత్ర్యమునిస్తే మేముకూడా పూపిరాడక వుక్కిరి బిక్కిరి అయినాసరే గాని మీరుమాత్రం వెంటనే మమ్మల్ని వదలిపెడితే మాదారిని మేము బ్రతుకుతాము.

జపానువారి సేనలు ఇండియాకు రాకమునుపే భారతీయులను మీరు వలిపి పారిపోతున్నారు. మా దేశీయులను అతినీచంగా చూస్తున్నారు. ఇదంతా భారతదేశరక్షణ కోసం కానేకాదు. మరెవరి రక్షణకోసమో నాకు తెలియదు."

పత్రికా ప్రతినిధులరాక

ఈ మండ్రపేసవిలో పత్రికా దుమ్ము ప్రాధ్యాన్యము అమెరికా సంయుక్తరాష్ట్రాల పత్రికలవారిద్దరు సేవాగ్రామంలో గాంధిమహాత్ముని ఆశ్రమానికి వచ్చారు. వారిలో వకరిపేరు చాప్లిను గారు. ఇతడు ఇంటర్నేషనల న్యూసు సర్వీసు విలేఖరి. మరివకరిపేరు చెల్లడను గారు. ఇతడు లైఫు అండు టైము అనే పత్రికావిలేఖరి.

గాంధిగారిని అరెస్టుచేస్తారన్న వదంతి

వీరిద్దరు ఢిల్లీనుంచి మహాత్ముని తో మాట్లాడగోరి ఆ మహాత్ముని నియ్యవలెనని వీరు ఢిల్లీనుంచి మహాత్ముని వద్దకు వ్రాశారు. గాంధిమహాత్ముని వెంటనే అరెస్టు చేస్తారని ఒక వదంతి వీరికి ఢిల్లీలో తెలిసింది. అందువల్ల గాంధిమహాత్ముని వద్దనుంచి జవాబు రాకుండానే వీరువెంటనే ఢిల్లీనుంచి సేవాగ్రామం వచ్చారు. మహాత్ముని అరెస్టు చేస్తే అప్పుడు తాము సేవాగ్రామంలో వుండే అవకాశం తప్పిపోతుందేమో అనే భీతితో వీరు యిక్కడికి వచ్చారు.

గాంధిగారి కొత్తవుద్యమమునుగురించి వీరు అనేక రకాలవార్తలను చదివారు. మహాత్ముడు వ్రాసిన వ్యాసాలలో పూర్వోత్తర సంబంధం లేకుండా తీయబడినవేవో కొన్ని వాక్యాలనూ ఇతరులు మహాత్ముని గురించి వ్రాసిన వాక్యాలనూ వీరు చదివారు.

"మీకు కేవలం ప్రతికూలములైన విషయాలనే మేము ఢిల్లీలో విన్నామ్గాని మీకు అనుకూలముగా వున్న ఒక్క విషయమును కూడా మేము విన లేదు. అందువల్ల మాకు మీ విషయంలో కలిగిన దురభిప్రాయములు నన్నిటిని పోగొట్టుకొనుటకే మేము మీ ఆశ్రమానికి వచ్చాము.

సహాయనిరాకరణోద్యమం తగిన పనా?

ప్రశ్న:- భారతీయులు జపానువారితో ఆయుధములను ధరించి యెందుకు యుద్ధము చెయ్యగూడదు? అహింసతో కూడిన సహాయనిరాకరణ పద్ధతినే యెందుకు అవలంబించవలెను? మీరు సహాయ నిరాకరణము నవలంబించిన యెడల జపానువారు ఇండియాను వశపరచుకొందురని మీ రేలాగు చెప్పగలరు? వారు ఇండియాను వశపరచుకొన్నయెడల మీ దేశీయులగతి యేమవుతుంది? అత్తమీద కోపంవల్ల కోడలు తన మూతురిని కుంపట్లో కూలవేయడం వంటిది కాదా? ముల్లుతీసి కొరడచుకోవడం కాదా?

మహాత్ముడు:-నేను కోరినందువల్ల శాత్రుయుద్ధ సంబంధమైన యితర కారణాలవల్లనే అనగా బ్రిటిషువారు యిదివరకు బర్మానుంచి యిండియాకు తమ సేనలను తీసుకొనివచ్చినట్లు యిటుపైన వారు ఇండియానుకూడా వదలిపోతారనుకోండి, అప్పుడు భారతీయులేమి చేస్తారు? అప్పుడు ఇండియాలోయేమి జరగుతుంది?

విలే:— ఈ విషయమునే మేముకూడా తెలుసుకోగోరుతున్నాము. అందుకే మేము మిక్కడికి వచ్చాము.

మాకు ఆయుధాలులేవు

మహా:— అటువంటిస్థితి కలిగినయెడల భారతీయులు జపానువారితో యుద్ధము చెయ్యడానికి మాకు ఆయుధాలులేవు. శత్రువులతో యుద్ధము చెయ్యడానికి ఇండియా దేశము తగిన సైనిక ప్రధాన కేంద్రము కాదు. తగిన కేంద్రముగా వుండడానికి యిండియా పనికిరాదు. కనక మిత్రమండలి సేనలను తగిన మరివక దేశములో కేంద్రీకరించవలెను. అనగా మరివక దేశమును చేసుగా చేయవలెను" అని ఇప్పుడు ఇండియాలో వున్న అమెరికా, బ్రిటను సంయుక్తసేనల ప్రధాన సేనానాయకుడు కొంత కాలమైన తర్వాత నిశ్చయించవలసి వస్తుంది. అనగా అటువంటి పరిస్థితులు ఇండియాలో కలుగుతాయి అని మనము కుందాము. వారినిర్ణయమును భారతీయులు మార్చగలరా? మార్చలేరు. గనక తమకున్న బలముమీదనే భారతీయులు ఆధారపడవలెను. ఇండియాలో భారతీయసేన లేదు. సైనికవసతులు లేవు. సాంగ్రామికవిద్యలో నిపుణులని చెప్పదగినవారెవరూ భారతీయులలో లేరు. గనక అటువంటిస్థితిలో భారతీయులకు అహింస తప్ప మరే ఆధారమూ లేకుండా వుండదు.

అహింసా విధానము సఫలమవుతుంది

మా అహింసావిధానము పూర్తిగా సఫలమవుతుందని నేనిప్పుడు సహేతుకంగా మీకు రుజువుచేస్తాను. జపాను సైనికులలో ఒక్కనినికూడా మేము చంప నవసరము లేదు. వారు మా దేశంలో వుండడానికే వీలు లేకుండా మేము చేస్తాము.

ప్రశ్న-మీరు అహింసావిధానము వల్ల జపాను వారి సేనలను యేలాగు నిరోధించగలరు?

(4 వ పేజీ చూడుడు)

కియాంగ్సీలో పోరాటము

చీనావారు షాంగ్యోను ఖాళీచేసిరి

హూపేలో జపానువారి పురోగమనము నాపిరి

చుంకింగు, జూన్ 17:—

కియాంగ్సీ రాష్ట్రములో క్వాన్ ఫెంగు సమైరృతిని 11 మైళ్ల దూరమునన్నున్న షాంగ్యోను చీనావారు ఖాళీచేసిరి.

దక్షిణ హూపేరంగంలో సాన్సీ దక్షిణముగా పోరాటము సాగుచున్నది. ఇచ్చట జపానువారు ముందుకురాకుండ చీనావారు ఆపిరి. ఇందు విషయమై రూటర్ ప్రత్యేక విలేఖరి ఈక్రింది విధముగా వ్రాయుచున్నారు.

చెకియాంగు-కియాంగ్సీరాష్ట్రముల మధ్యనున్న రైలురోడ్డు రాకపోకల మార్గములన్నిటిని తమవశము చేసుకొనుటకు జపానువారు చేయుచున్న ప్రయత్నములు పూర్తికావచ్చుచున్నవి. చకియాంగు-కియాంగ్సీ సరిహద్దుకు 40 మైళ్ల దూరముననున్న ముఖ్య రైలుస్టేషనగు షాంగ్యోను చీనావారు ఖాళీచేసినట్లు నేటిరాత్రి అధికారులు ప్రకటించినారు. ఈ నగరమునకై జరిగిన పోరాటములో 8 వేలమంది జపానువారు హతులైరి. నగరరక్షణశ్రేణుల నన్నిటిని నాశముచేసి చీనావారు నగరమును ఖాళీచేసిరి.

చీనావారు 10 స్థలములను తిరిగిపట్టుకొనిరి

షాంగ్యోను ఖాళీచేసినట్లు చీనాసైనికాధికారులు గావించినప్రకటనలో చూచియనుకు 26 మైళ్ళ పశ్చిమమునన్నున్న చాంగ్‌చాపాను నేటిరాత్రి చీనాసేనలు తిరిగి పట్టుకొన్నట్లు గలదు. జపానువారివెనుకపార్శ్వమున చీనావారు అగ్రమపత్తనము 10 ముఖ్యపట్టణములను మరల పట్టుకొనిరి. వీనిలో షెన్ షీను, టంగ్‌చాంగ్, ఇయాయు, టంగ్‌యాంగ్, పాకాంగ్, టంగ్లూఅను పట్టణములు కలవు. ఇది యిట్లుండ, చీనావారు ధైర్యసాహసములతో తిరుగుదాడులు గావించి, ఖూచౌపైపు ముందుకు వెళ్లుచున్నారు.

బారుండా సంస్థానాధీశుడు

పరిపాలనాధికారం తాత్కాలికముగా తొలగింపబడెను

న్యూఢిల్లీ, జూన్ 17:—

కొన్ని విషయాలగూర్చి విచారణ జరిగేవరకు బారుండాసంస్థానాధీశునకు తాత్కాలికముగా పరిపాలనాధికారం తొలగించబడినట్లు యిక్కడ అందినవార్తలవల్ల తెలిసెను. కొంతకాలంనుండి ఆ సంస్థానాధీశుడు సంస్థానం వెలుపలనే నివసించుచున్నాడు.

(స్వ. వి.)

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

బండ్ల రాకపోకలు

ది 20-6-1942 నుంచి క్రొత్త టైంటేబిలు అమలులోకి వచ్చును. ముఖ్యమయిన మార్పులక్రింద కనుపరచబడినవి. వివరములు స్టేషనులలో ప్రదర్శింపబడియున్న షీట్ టైంటేబిలులో చూచుకొనవలెను.

నెం. 1 దినువ మెయిలు సా॥ 5-5 గం॥లకు బదులు 5-15 కు మద్రాసు వదలి ఇప్పటి వలెనే పగలు 2 గం॥లకు వాల్తేరు చేరును.

నెం. 2 ఎనువ మెయిలు ఇప్పటివలెనే ము॥ 1-45 గం॥లకు వాల్తేరు వదలి మద్రాసుకు ఉ॥ 8-5 గం॥లకు బదులు 8-20 గం॥లకు చేరును.

నెం. 4 ఎనువ గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ ఇప్పటివలెనే ఉ॥ 9-5 లకు బెజవాడ వదలి రా॥ 7 గం॥లకు బదులు 7-15 గం॥లకు మద్రాసు చేరును.

నెం. 9 దినువ ప్యాసెంజరు రా॥ 8-30 గం॥లకు బదులు 7-55 గం॥లకు మద్రాసు వదలి రా॥ 11 గం॥లకు బదులు 11-5 గం॥లకు వాల్తేరు చేరును.

నెం. 27 దినువ ప్యాసెంజరు ఇప్పటివలెనే ఉ॥ 5-55 గం॥లకు గూడూరు వదలి సా॥ 6-20 గం॥లకు బదులు 4-40 గం॥లకు బెజవాడ చేరి ఆపైన రాజమండ్రివరకును పోవును. సా॥ 6 గం॥లకు బెజవాడ వదలి రా॥ 11-10 గం॥లకు రాజమండ్రి చేరును.

నెం. 32 ఎనువ ప్యాసెంజరు ఉ॥ 6 30 గం॥లకు బదులు 6-20 గం॥లకు వాల్తేరు వదలి ఉ॥ 11-45 గం॥లకు బదులు 11-50 గం॥లకు మద్రాసు చేరును.

నెం. 5 దినువ మెయిలు సా॥ 6-30 గం॥లకు బదులు 6-40 గం॥లకు మద్రాసు వదలి ఉ॥ 11-40 గం॥లకు బదులు 11-45 గం॥లకు రాయచూరు చేరును.

నెం. 26 ఎనువ ప్యాసెంజరు సా॥ 6-25 గం॥లకు బదులు 4-55 గం॥లకు రాయచూరు వదలి సా॥ 4-5 గం॥లకు బదులు 4-20 గం॥లకు మద్రాసు చేరును.

నెం. 7 దినువ మెయిలు రా॥ 9-30 గం॥లకు బదులు 9 గం॥లకు మద్రాసు వదలి ఉ॥ 7-10 గం॥లకు బదులు 7 గం॥లకు బెంగుళూరుసిటీ చేరును.

నెం. 28 దినువ ఎక్స్‌ప్రెస్ ము॥ 12-50 గం॥లకు బదులు 12-15 గం॥లకు మద్రాసు వదలి బెంగుళూరుసిటీ రా॥ 8-10 గం॥లకు బదులు 8 గం॥లకు చేరును.

నెం. 18 దినువ ఎస్. ఐ. ఆర్. మలబార్ - కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్ రా॥ 7-5 గం॥లకు బదులు 7-10 గం॥లకు మద్రాసు వదలి రా॥ 11-52 గం॥లకు బదులు 12-13 గం॥లకు జోలార్‌పేట చేరును.

నెం. 8 ఎనువ మెయిలు రా॥ 8-50 గం॥లకు బదులు 8-40 గం॥లకు బెంగుళూరు సిటీ వదలి ఇప్పటివలెనే ఉ॥ 6-20 గం॥లకు మద్రాసు చేరును.

నెం. 24 ఎనువ ఎక్స్‌ప్రెస్ ఉ॥ 7-30 గం॥ బదులు 7-20 గం॥లకు బెంగుళూరు సిటీ వదలి ము॥ 2-40 గం॥లకు బదులు 2-45 గం॥లకు మద్రాసు చేరును.

EDUCATIONAL

"1ST JULY 1942: FRESH Sessions: Radio Servicing, Wireless Telegraphy, Electrical Engineering, AMIEE - Govt. & London exams - prospective careers - Intensive training in theory & practical work. RADIO ELECTRIC INSTITUTE, Lamington Chambers, Bombay4."

THE HINDU COLLEGE Guntur, reopens on Monday 22nd June and offers instruction in the following parts and groups of the Intermediate Course of Studies.

Part I English.
Part II Sanskrit, Telugu Urdu, Hindi.
Part III (a) Mathematics, Physics & Chemistry
(b) Botany, Physics & Chemistry
(c) Agriculture, Physics & Chemistry
(d) Agriculture, Botany & Chemistry
(e) Mathematics, Accountancy & Banking
(f) Economic Geography, Accountancy & Banking.
(g) Indian History, British History & Banking.

B. RAMACHANDRA RAO, *Principal*

మునిసిపల్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్ మచిలీపట్టణము
(రాబోవు సెమను జులై 2 వ తేదీ గురువారము ప్రారంభమగును)
ఇండస్ట్రియల్ స్కూల్ స్టాండర్డుకు మెకానికల్ అండ్ యెలక్ట్రికల్ యింజనీరింగ్ సబ్జెక్టులలో కోర్సులు యేర్పాటు చేయబడును. ప్రాస్పెక్టసు, అడ్మిషన్ ఫారములకు ఒక అణాస్టాంపుతో సూపరింటెండెంటు పేర వ్రాసికొనుడు.

సెకండరీ ట్రైనింగు క్లాసులు:- జూన్ 22-వ తారీఖున ప్రారంభము, జీతము నెల 1-కి రూ. 2-8-0. ప్రతి సంవత్సరము చాల మంచి రిజల్టు. వెంటనే దరఖాస్తులు పంపుడు. హెడ్ మాస్టర్, నోబుల్ ట్రైనింగుస్కూలు, మచిలీపట్టణము.

బోస్టు యస్. యస్. యల్. సి:- జూలై 1-వ తారీఖున ప్రారంభము. టైపు రైటింగ్, బుక్-కీపింగు, షార్టుహాండు, కమర్షల్ కరస్పాండెన్సులు నేర్పబడును. ప్రిన్సిపాల్, నోబుల్ హైస్కూలు, మచిలీపట్టణము.

వేలంప్రకటన

నర్సరావుపేట డి॥ ము॥ కోర్టులో
కొవ్వూరు డి॥ ము॥ కోర్టు ఘయిల్
O. S. 377/1937 E. P. 104/1941

వాది:- తాళ్లూరి సూర్యనారాయణ (డిక్రీహోల్డరు).

ప్రతివాదులు:- శ్రీ రాజా మల్రాజు వెంకట నరశింహారావు, బహద్దరు జమీందారు గారు వగైరాలు.

గుంటూరు డిస్ట్రిక్టు నరసరావుపేట గ్రామములో ప్రతివాదుల కాబూకు 1 ప్రతివాది గారి పేరుతో శ్రీనరసింహా కాటన్ ప్రెస్‌లో వున్న 150 షేర్లు, పై డిక్రీ బాకీ క్రింద షేరు 1-కి రు. 200 ల చొప్పున అయిదు షేర్లు ఒక్కొక్క లాటుగా వేలం వేయబడును.

వేలం వాయిదా 29-6-1942 తేదీ పగలు 11 ఘంటలకు.

నర్సరావుపేట 15—6—42 } పి. క్రిష్ణమూర్తి, vakil for D. H.

బహిష్టు, గర్భము ఏ కారణములచే నైనను 4, 5, మాసములుగా నిలిచిపోయినను "రుతు ప్రవర్తిని", గవర్నమెంటు రిజిస్టర్డు, నివారించును. వెల రు. 2/- పోస్టేజి 0-8-0.
సంతాన నిరోధము "పత్యరి" గవర్నమెంటు రిజిస్టర్డు గర్భము కాదు. ఆరోగ్యమును, తెరపక పర్రను ప్రాపమును కలిగి కలదును. శాశ్వతమును సుందరులకు రు. 3/- తాళ్కాలికము రు. 1-8-0. పోస్టేజి వేరు. ఇంగ్లీషులో వ్రాయుడు
KAVIRAJ R. CHAKRAVARTHY, 24, Dehendra Ghosh Road (A,P,M.) Calcutta Phone South 308.

మీబిడ్డ ఆరోగ్యమునకు తల్లిపాలే అవసరము
పండిత నోరి రామశాస్త్రులవారి
క్షీరవర్ధని
తల్లిపాలను వృద్ధిచేయును
ఆయుర్వేద నిలయం, బెజవాడ.

గంటల పంచాంగం

శ్రీప్రభానువత్సర నిజజ్యేష్ఠము పంచమి
1942 సం॥ జూన్ 19 శుక్రవారం
సు॥ పం ఉ 8-46 మ రా 2-18 వర్జ్య
ప 1-43 ము 3-21 వ.
శు॥ షష్ఠి జూన్ 20 శనివారం
శ మ ఉ 9-5 పూర్వ రా 2 58 వర్జ్యం
ప 10-31 ము 12-10 వ.

ఆంధ్రపత్రిక
1942 సం॥ జూన్ 18-వ తేది
గురువారము

డిఫెన్సు నిబంధనలు

ఇండియా డిఫెన్సు నిబంధనలయందు, ప్రభుత్వమువారు, దేశరక్షణకార్యములకుగాను ప్రైవేటు వ్యక్తుల గృహములను ఆస్తులను స్వాధీనపరచుకొనుటకు, పలువిధములగు అధికారములను పైకొని యుండిరి. వీని నుపయోగించుటయందు అధికారులు చాల జాగ్రత్తతోడను నిగ్రహముతోడను వ్యవహరించిననే తప్ప, ప్రజ లీచట్టమువలన దుర్భరమగు ఇక్కట్టులకు గురికావలసివచ్చునని, శాసనసభ్యులపుడు ఆక్షేపించియుండిరి. గాంధి మహాత్ము డిపుడు, అమెరికను పత్రికావిలేఖరులతో సంభాషణలయందు దాహరించినవివరములను గాంచిన మొదల, ఆవిమర్శ లెంతసరియైనవో తెలియ గలదు. కొన్నిప్రాంతములలో అధికారులు,—సైనిక కార్యములకు కావలె నని — వేలకొలది ప్రజలను తమగృహములను వదలి, గ్రామములను ఖాళీచేసి వెడలిపోవలె నని యుత్తరువు గావించుచుండిరి. ఆవిధముగ వెడలగొట్టబడిన ప్రజలు, తలదాచుకొనుటకు ఏదో విధ మగు ఆశ్రయముల కల్పించుట గూడ తమ విధులలో నొకటి యని అధికారులేమాత్రమును తలంచుట లేదు. ఇట్టి చర్యలచే, ప్రజలలో తీవ్రమగు అసంతృప్తి వ్యాపించుట ఆశ్చర్యము కాదు. గాంధి మహాత్ము డు సూచించినటుల, ఇంగ్లండు సందుగాని, మరే యితరస్వపరిపాలిత దేశమునందుగాని ప్రభుత్వాధికారులు ప్రజల నీవిధమున నిరాశ్రయులుగ నొనర్చి యూరికొనియుండరు. ఇతరులగృహము బలవంతముగ దీసికొనుటకు ప్రభుత్వము వారి కధికారముగలదు గాని నిరాశ్రయు లైన, ప్రజలకు అట్టి అధికారము లేదు. ఇందు చే, ఇతర ప్రాంతములలో సుఖంగ దాముగ క్రొత్తనివాసము ఏర్పరుచుకొనుట, అట్టి ప్రజలకు సుసాధ్యము గాదు. కనుక అధికారులు గృహములను సైనికావశ్యకతకొరకు ఖాళీచేయించునపుడు, తామే వారి కితరప్రాంతములలో నివాససౌకర్యములచూపుటవసరము.

చెన్నరాష్ట్రమున, సైనికకార్యములకొరకు గ్రామముల ఖాళీచేయించిన సందర్భములు చాల తక్కువేయైనను, ప్రజలగృహములను తీసుకొనుటయం దధికారులు అవలంబించుచున్న పద్ధతులు, ప్రజలకు అనవసరమగు చిక్కులకు పాల్పరుచుచున్నవి. రాష్ట్రీయ ప్రభుత్వమువా రిటీవల గావించిన హెచ్చరికను పురస్కరించుకొని, చెన్నపట్టణమునుండి చాల కుటుంబములు, జిల్లాలయందలి పట్టణములకు తరలి వెళ్లి అచటి నివసించుచుండిరి. వీరిలో అత్యధికభాగము స్త్రీలు, పిల్లలు, వృద్ధులు. జిల్లాలయందలి ఎ. ఆర్. పి. అధికారులు, ఇట్టి కుటుంబములు నివసించుచున్న గృహములలో కొన్నిటి నికొలదిగంటలలో ఖాళీచేసి తమ స్వాధీనపరుపవలె నని ఉత్తరువులు గావించుచున్నటుల దెలియుచున్నది. పొగురూరియందు ఈవిధముగ నిరాశ్రయులుగ నొనర్పబడుచున్న కుటుంబముల గతి ఏమి గావలసివచ్చునో యను ఆలోచన అధికారుల మనస్సునందున్నటులే గనుపింపదు. స్థానికోద్యోగులు కొంద రీయధికారములను వ్యక్తులపై అక్రమముగు ఒత్తిడి కల్గించుటకు దుర్వినియోగపరచు సందర్భములు గూడ తక్కువగావు. ప్రభుత్వము వారీ విషయమై ఆలోచించి, ప్రజలకు అనవసరముగ ఇబ్బంది గలుగకుండ కట్టుబాటులొనర్పవలసియున్నది. ఈ సందర్భమున, ప్రభుత్వమువారు — తగిన ఇతర గృహములు అద్దెకు లభించు ప్రదేశములయందు ఆవిధముగ అద్దెకు దీసుకొనవలెనే గాని నిర్బంధాధికారముల నుపయోగింపకుండుటుచితము. అట్టిగృహములు లభింపని సందర్భములయందు, కుటుంబములు నివసించుచున్న భవనములను మినహాయించి, ఇతర గృహములను మాత్రమే తీసుకొనవలెను. ఇక ఇతరత్ర గృహములు లభింపనపుడు మాత్రమే ప్రజలు నివసించు గృహములను దీసుకొనుటకు ప్రయత్నింపవచ్చును. అపుడైనను, ఆ విధముగ నిరాశ్రయు లైనవారికి, మరియొకచోట ఆశ్రయముల గన్పరుపవలెను. ప్రభుత్వమువారు త్వరలో ఇట్టి కట్టుబాటుల నొనర్పనిచో, ప్రజలలో చాల అలజడి గల్గుట నిశ్చయము.

వ్యాఖ్యలు-విమర్శలు

నిన్నటిదినం కౌన్సిల్ సభలో మదనూరు రిమినాలు చర్చజరిగిం తరవాత యుద్ధ నిర్వహణకుగాను ప్రభుత్వంవారు నూరుకోట్ల పౌనుల రుణంచేయటానికి సభవారు ఆమోదించారు. ఈయుద్ధం ప్రారంభమైనదిమొదలు పార్లమెంటు మొత్తం వెయ్యిన్నీ ఐదుకోట్ల పౌనులను మంజూరుచేసింది. బ్రిటనులో రోజుకు ఒకకోటి యిరవైలక్షల పౌనులు యుద్ధానికిగాను ఖర్చు అవుతున్నది. యుద్ధం మొదలు పెట్టినప్పటినుంచీ ఇప్పటివరకూ 860 కోట్ల పౌనులు వ్యయపరచబడినవి!

* * *

రోజుకు కోటీయిరవైలక్షలు! రూపాయలుకావు పౌనులు! ఈ లెక్కను యుద్ధము నిసీవరకూ, ఏడాదికి ముగియనీ, రెండేండ్లు కానీ, మూడేండ్లు పట్టనీ, కోట్లకుకోట్లపౌనులు ఖర్చుకావలసిందే. పోనుపోను ఈ ఖర్చు హెచ్చవ అవుతుందేగాని తగ్గటానికి వీలుండదు. ఒక్క బ్రిటను మాత్రమే కాదు ఈ విధంగా ఖర్చుచేయడం. అమెరికా, రష్యా మొదలైన మిత్రరాజ్యాలుగాని, జర్మనీ, జపాను మొదలైన శత్రురాజ్యాలుగాని రోజుకు ఎంతెంత ఖర్చు చేస్తున్నవో వివరాలు మన కంతగా తెలియవు.

* * *

ఇంతటి ధనవ్యయంతో ప్రపంచంలో ఇదివర కెన్నడూ ఏ యుద్ధంగాని జరిగి వుండలేదు. లెక్కించటానికీ కూడా శక్యంగాని ఈద్రవ్యరాశియావత్తూ ముఖ్యంగా యుద్ధనౌకలు, వాయువిమానాలు, టాంకులు, శతఘ్నులు, మరఫిరంగులు, విమానయోధులూ మొదలైన మారణసాధనాలకోసమే వినియోగమవుతూవుంది. వ్యయమధికమైనకొద్దీ మారణ యంత్రాలసంఖ్య హెచ్చిపోతుంది. ఆయుధసంఖ్య హెచ్చిన కొద్దీ యుద్ధం ఎక్కువప్రాణాలను బలిగొంటున్నది ఈవిధంగా ధనవ్యయానికీ, ప్రాణనష్టానికీ అవినాభావసంబంధం ఏర్పడిపోయింది.

* * *

ప్రపంచజాతులకు స్వాభిమానమూ, స్వాస్థ్యపరత్వమూ, సామ్రాజ్యకాంక్ష మొదలైనవి తొలగిపోనంతవరకూ, ప్రజలు పశుబలంమీద ఆధారపడటం మాని ఆత్మశక్తిని వృద్ధిచేసుకోనంతవరకూ ఈ సంహారకకార్యం అనివార్యమనే చెప్పవచ్చు. ప్రపంచంలో యుద్ధాలను అంతమొందించటానికనే 1914-18 పు ఐరోపా సంగ్రామం జరిగింది. కాని రెండుదశాబ్దులు గడిచినవో లేదో వెనకటి యుద్ధాన్ని మరపించగల ప్రపంచ మహాసంగ్రామం బయలుదేరింది. యుద్ధాలవల్ల చేకూరే శాంతి తాత్కాలికమేగాని శాశ్వతంకాదని తేలిపోయింది. మానవహృదయంలో పరివర్తనం కలిగితేనేతప్ప మానవకోటికి తరణోపాయం లేదనీ, ప్రపంచంలో శాంతి రాజ్యమేలదనీ స్పష్టమౌతుంది.

* * *

జిన్నా, నెహూర్రాలుకలసి సంప్రదించాలి అని శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారు, చేసిన సూచనకు, జవహర్‌లాల్ నెహ్రూ సమాధానం చెబుతూ దేశస్వాతంత్ర్యం విషయంలో జిన్నాగారు తమతో ఏకీభవించినట్లయితే జిన్నాగారితో సంప్రదించటానికి తనకు అభ్యంతరం లేదన్నాడు. ఒక్క నెహ్రూపండితుడే కాదు, మహాత్మగాంధీ, అబుల్ కలాం ఆజాదు, రాజేంద్రప్రసాదు మొదలైన కాంగ్రెసు నాయకులందరూ జిన్నాగారితో సమాధానానికి రావటానికి ఎంతో ప్రయత్నించిన సంగతి రాజగోపాలాచార్లిగారికి తెలియని విషయమా? కాంగ్రెసువారు ముస్లింలీగుకు లొంగివచ్చినట్లుద్దేశ్యం జిన్నాసాహేబు బిర్రబిగుసుకొని కూర్చోటంవల్లనే కాంగ్రెసు వొంటరిగా స్వాతంత్ర్య సంరంభాన్ని సాగించవలసివచ్చింది. దేశ స్వాతంత్ర్యం వచ్చితరవాతనేగదా పాకిస్థాన్ గానీ, హిందూస్థాన్ గానీ మరేస్థాన్ గానీ, ఆచార్లగారు జిన్నాగారిని అందుకు వొప్పించగలరా?

* * *

కలకత్తాలోనూ, చుట్టుప్రక్కల వుండే పారిశ్రామిక కేంద్రాల లోనూ, చిట్టిగాంగు బొంబాయిలోనూ బాలురపాఠశాలలనూ, బాలికల, స్త్రీల విద్యాసంస్థలను ప్రభుత్వంవారు ప్రస్తుతం తెరవబోవటంలేదని బెంగాలు ప్రభుత్వంవారు ప్రకటనచేశారు. వీటి విద్యాభ్యాసానికి ఇతర ఏర్పాట్లు చేయబడతాయని కూడా ప్రభుత్వం ప్రకటించింది.

* * *

మదరాసు ప్రభుత్వంవారు మాత్రం మదరాసులో కళాశాలలను, పాఠశాలల నన్నిటినీ తెరవబోతున్నారు. కలకత్తా, చిట్టిగాంగులకు వుండేంత వుపద్రవం మదరాసుకు లేదని మదరాసు ప్రభుత్వంవారి వుద్దేశం కావచ్చు. కాని, ఈ మధ్య మదరాసు గవర్నరు సలహాదారులు బహిరంగోపన్యాసాలలో స్త్రీలూ, వృద్ధులూ, శిశువులూ పాత్రమైనంతవరకు నగరం విడిచి వెళ్లవలసిందని పౌరులకు సలహాయిస్తున్నారు. స్త్రీలూ, పిల్లలూ నగరంలో వుండటం క్షేమకరం కాకపోతే బాలబాలికలకూ, స్త్రీలకూ విద్యాసంస్థలను నగరంలోనే ఎందుకు ఏర్పాటుచేయాలి? బెంగాలు ప్రభుత్వంవారు చేసినట్టుగా నగరంలో కాకుండా ఇతర ప్రాంతాల్లో ఏర్పాట్లు చేయరాదా?

* * *

'యుద్ధంలో మొదటనిజంచచ్చిపోతుంది' అనేది లోకోక్తి అయింది. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు యుద్ధానికి బలి అవ్వబోయే మరొక ప్రాణికూడా దీనికి చేరుస్తున్నారు. ఆంధ్రదేశంలో వుండే 10 జిల్లా బోర్డులలో 8 జిల్లా బోర్డులను అడ్వయిజర్ ప్రభుత్వం రద్దుచేశారు. ప్రజాస్వామ్యంకోసం చేస్తున్నామనే ఈయుద్ధంలో ప్రజాస్వామ్యమే ముందు బలి యివ్వబడుతున్నదనీ నుడుతారు జిల్లాబోర్డునుగూడా ప్రభుత్వం బలిగొన్నదనీ వెంకట్రావుగారంటున్నారు.

కలకత్తాలో విద్యాసంస్థల నెలవుల తరువాత తెరువబడవు

కలకత్తా, జూన్ 17:— కలకత్తాలోనూ, అక్కడికి సమీపమునుండే పారిశ్రామికప్రాంతాలలోనూ, చిట్టిగాంగుయందును బాలబాలికల ప్రభుత్వ పాఠశాలలు నెలవుల అనంతరం తిరిగి ఉత్తరవు చేసేవరకు తెరువబడవని యీవార్త వెలువడిన బెంగాలుప్రభుత్వప్రకటన దెలుపుచున్నది.

అనవసరమైనట్టిప్రజలు ఆపాయప్రాంతాలను వదలిపోవునట్లు ప్రోత్సహించుట ప్రభుత్వవిధానముగా నున్నందున బెంగాలు ప్రభుత్వం ఇట్టి ఉత్తరువు చేసియున్నది. ఈ పాఠశాలలో చదువుచుండిన బాలబాలికల విద్యాసౌకర్యములకు వేరే ఏర్పాట్లు సాధ్యమైనతత్వరలో గావింపబడును.

అనధికారులు నిర్వహించే పాఠశాలల విషయమున కూడా యీపద్ధతియే వారు పాటించవలె నని సలహా యివ్వబడుచున్నది. అందుకు తగుసహాయము ప్రభుత్వము యివ్వగలదు.

మద్రాసు విశ్వవిద్యాలయ కార్యాలయం

మదరాసు విశ్వవిద్యాలయ కార్యాలయం యీనెల 22 వ తేదీనుండి మదరాసు చేపాకులోని స్వంత భవనములందు పని చేయును.

ముఖ్యాంశములపై అభిప్రాయభేదాలు

జిన్నాతో సంభాషణలు జరుపుటకు అవాంతరము

సి. ఆర్. సూచనకు పండితనెహ్రూ ప్రత్యుత్తరం

పాఠశాలలకు సెలవులు రాజప్రతినిధిభవనం సైనికశాఖ ఉపయోగమున కివ్వవచ్చునను సూచన

బొంబాయి, జూన్ 17:— జవహర్‌లాల్ నెహ్రూగారు పత్రికావిలేఖరులతో నేడు బొంబాయిలో ఈలాగున చెప్పారు:—

"సాంఘిక సమస్యను పరిష్కరించుటకు నేను జిన్నాగారితో మాట్లాడవలె నని సి. రాజగోపాలాచారిగారు చెప్పినట్లు నాకిప్పుడు తెలిసింది. కాంగ్రెసువారు ముఖ్యముగా కోరుతూవున్న సంపూర్ణస్వాతంత్ర్యము నేను జిన్నాగారితో మాట్లాడుటకు నా కేవిధమైన అభ్యంతరమూ లేదు. కాంగ్రెసు నాయకులలో మరెవరికీ కూడా యేవిధమైన అభ్యంతరమూ వుండ దని కూడా నేను నమ్ముతున్నాను. నేనూ జిన్నాగారూ కూడా ఆమోదించగలిగిన ముఖ్యమైన సమాధానము ఒకటి వుంటేగాని మే మిద్దరమూ కలసి చర్చించుటవల్ల లాభ మేమీ కలగదు. ప్రధానాంశమును గురించి యేకాభిప్రాయము కలిగిన యడల తక్కిన అంశములను గురించి భిన్నాభిప్రాయములున్నప్పటికీ ఇద్దరికీ అభ్యంతరం లేదు.

పాకిస్తానును గురించి చర్చించుట నిరుపయోగం

పాకిస్తాను విషయంలో మాకిద్దరికీ యేకాభిప్రాయంలేదు గనుక దానిని గురించి నేను చర్చించడంవ్యర్థమే. ఇండియాకు సంపూర్ణస్వాతంత్ర్యము లభించుటకు తక్షణ ఇండియాలో విదేశీయుల ఆధిపత్యము లేకుండా చేయుటకుతగిన సాధనములను గురించి జిన్నాగారూ నేను కలసి చర్చించవచ్చును. ఇండియాలో విదేశీయుల ఆధిపత్యము లేనియడల వారి సంబంధములేకుండా దేశములోని సమస్యలను దేశీయులే నిర్ణయించుకొనుటకు వీలవుతుంది. ఇందుకు జిన్నాగారంగీకరించిన యెడల పాకిస్థానునుగురించి జిన్నాగారునూ నేనునూ యిప్పుడు మాసన్న భిన్నాభిప్రాయములనే యిటుపైనికూడ కలిగివుండవచ్చును. పాకిస్థాను ముఖ్యముగా యేర్పడవలె నని జిన్నాగారు గట్టిగా నమ్మవచ్చును. అది యేర్పడగూడ దని నేను నమ్మవచ్చును. ప్రధానాంశము భారతదేశ స్వాతంత్ర్యముగాని పాకిస్థాను కాదు.

క్రిప్సుగారితో రాయబారములు

ఆందువల్లనే క్రిప్సురాయబారాల సందర్భమున కాంగ్రెసు తెలిపిన కోరికబ విషయమై జిన్నాగారికిన్నీ సావర్కరుగారికిన్నీ కూడా యే విధమైన ఆక్షేపణ వుండజాలదని నేను ఢిల్లీలో చెబుతుకు చెప్పాను.

జిన్నావైఖరి

"రాజకీయాధికారమును బ్రిటిషువారు భారతీయులకు వశపరచవలెనని కాంగ్రెసువారు క్రిప్సుగారిని కోరుటకుకూడా నేను ప్రతికూలుడనే" అని జిన్నాగారు తరువాత ప్రకటించారు గనుక జిన్నాగారికిన్నీ కాంగ్రెసువారికిన్నీ సాంఘిక కారణములనుబట్టి మాత్రమే గాక రాజకీయ కారణములనుబట్టి కూడా ప్రధానము లైన అభిప్రాయ భేదాలున్నాయని స్పష్టముగా తెలుస్తూనేవుంది.

సి. రాజగోపాలాచారిగారి ప్రచారం

ఏవిధంగా చూసినా కూడా సి. రాజగోపాలాచారిగారి ప్రచారం పూర్తిగా పెడదారినే పడుతూ వుంది. నా దృక్పథమునుండి మాత్రమే కాకుండా రాజగోపాలాచారిగారి దృక్పథమునుంచి చూసినా కూడా యీ ప్రచారము పెడదారినే పడుతూవుందని నేను చెప్పగలను. కొన్ని ఫలితములు యేర్పడుటకొరకే రాజగోపాలాచారిగారి పద్ధతిని అవలంబించారు. దీనివల్ల ఆ ఫలితములు కలగడమునకు అటంకములు మరింత అధికమే అయినాయి.

రాజప్రతినిధి భవనమును సైనికాధికారులకు వశపరచరాదా?

"సైనికశాఖవారికి కొన్ని భవనములను, కొన్ని ప్రాంతములను వశపరచక తప్పదు గాని యీ విషయంలో అధికారులు చాలా బాగా ఆలోచించి పనిచేస్తూ వుండవలెను. రాజప్రతినిధి మొదలైన ప్రభుత్వోద్యోగులు నివసిస్తూ వున్న బ్రహ్మాండములైన భవనములను సైనికశాఖవారికి వశపరచి వారితరగృహములలో నివసించడము మంచి పద్ధతిగాని విద్యాలయముల భవనములను సైనికశాఖవారి కెంతమాత్రము వశపరచగూడదు. మధ్యరాష్ట్రములలో దొరతనమువారు ఒక ట్రెయినింగు కాలేజి భవనమును యుద్ధ కార్యాల నిమిత్తము వశపరచుకున్నారు. విద్యాలయములను దొరతనమువారు తీసుకొన్నయడల ఆవిద్యాలల నిమిత్తము యితరగృహములను సమకూర్చవలెను గాని ఆపాఠశాలలను మూసివేయగూడదు. చీనాలోను, స్పెయిన్లోను యుద్ధము జరుగుతూ వున్నా కూడా విద్యాశాలలన్నీ పనిచేస్తూనేవున్నాయి. ఒక ప్రాంతమునుంచి ప్రజలను పంపించివేయుటకు దొరతనము వారు నిశ్చయించినయడల మరి వక ప్రాంతములో వారు నివసించుటకు వారి కన్నిసౌకర్యములను సమకూర్చవలెను.

మహాత్మునితో జరిగిన సంభాషణలను వెల్లడించ వీలులేదు

నాకున్నూ, మౌలానా ఆజదు, మహాత్మ గాంధి గార్లకునున్నూ జరిగిన సంభాషణలను గురించి భారతకాంగ్రెసు కార్యసంఘంవారు లోచించి వక నిర్ణయము చేసేవరకు నేను వాటిని వెల్లడించజాలను. కార్యసంఘంవారి నిర్ణయము యెలాగు వుంటుందో నాకు తెలియదు.

రైల్వేనేలలో సాగుహక్కులు

మదరాసు, జూన్ 17:— తనుబడిధాన్యాల పంట యీ రాష్ట్రంలో ఎక్కువ చేయుటకు రైల్వే పోరంబోకులు సాగుచేయించుటకు ప్రభుత్వంవారు ఏర్పాటుచేసిరి. ద. ఇ. రైల్వేకంపెనీవారి బి. తరగతి భూములను ప్రభుత్వం రిసెన్యూ డిపార్టుమెంటువారి ద్వారా గుత్తకిచ్చుటకు కంపెనీవారంగీకరించిరి. రైల్వేవారు కొన్ని ఎ. తరగతి భూములను రైల్వే స్టేషనుల చేరువగ నున్నవాటినికూడ యిచ్చుటకు అంగీకరించిరి. కొంత అద్దె యివ్వవలసియుండును. కాని రైల్వేవారు కావలసినపుడు తిరిగి తీసుకొందురు. అపుడు కవులకొరకిచ్చిన అద్దె వాపసు యివ్వబడును. స్థానిక రిసెన్యూ అధికారులకు దరఖాస్తులు పెట్టుకోవలెను. ఎం. ఎస్. ఎం రైల్వే, బి. ఎన్. ఆర్. రైల్వేలనుగూడ యీ ప్రకారం చేయ ప్రభుత్వంవారు కోరుచున్నారు. (ప్ర. ప్ర.)

సమాచారం తెలుసుకునే అధికారం

డిఫెన్సుకూల్సు 116 ప్రకారం యెవరి వద్దనున్న సమాచారమయినా తెలుసుకొనుటకు, అందుకు సంబంధించిన పత్రములు పైకొనుటకు అధికారం గవర్నరుగారు రైల్వేపోలీసు డిప్యూటీ ఇనస్పెక్టరు-జనరలుగారికి, సి. ఐ. డి. డిప్యూటీ ఐ. జి. కి, స్పెషలుబ్రాంచి పోలీసు సూపర్నెంటుకి గవర్నరుగారు ఒసంగిరి.

(7-వ కాలము తరువాయి)

బెజెర్టా సమీపంలో

బెజెర్టా సమీపంలో బ్రిటిషు నావలను తామీదికు శత్రు విమానాలు వచ్చెను అప్పుడు బ్రిటిషు విమానాలు మాల్టానుండి వెళ్లి శత్రువిమానాలతో పోరాడెను. 12 శత్రు విమానాలు పడగొట్టబడెను. అమెరికన విమానాలు ఇటాలియను యుద్ధనావపై దాడి చేయలేదు. ఈ అమెరికను విమానదళమునకు జే-మాసనుగారు నాయకత్వము వహించి నడిపించిరి.

రెండు ఇటాలియను క్రూయిజర్ల నష్టము

కైరో, జూను 16:— పాంటలేరియా సమీపమున నౌకాదళ విమానములు జరిపినదాడిలో ఒక ఇటాలియను క్రూయిజరుకు దెబ్బతగిలి తగలబడెను. ఒక డిస్ట్రాయరుకు బహుళా దెబ్బతగిలినది అని అధికారరీత్యా ప్రకటింపబడెను.

మధ్యధరాలో మరొక ఇటాలియను నౌకాబలముపై జరిపినదాడిలో అరంగళ్ళ ఫిరంగులుగల క్రూయిజరుకు ఒకడిస్ట్రాయరుకు ఇతర నావలకు దెబ్బతగిలెను.

యుద్ధపైకెక్కుస్టేట్సు సైన్య విమానదళం వారు నడిపిన అమెరికను లిబరేటర్లు సోమవారంనాడు ఒక ఇటాలియను నౌకాబలంపై దాడిజరిపి, ఒక ట్రెంటో క్రూయిజరును ముంచి, రెండు ఇటాలియను యుద్ధనావలకు అనేక దెబ్బలు తగిలించినవి.

మాల్టాను, టూబ్రూకును బ్రిటిష్ నష్టములు

మధ్యధరాసముద్రంలో బ్రిటిష్‌నావల ముఠాకు కొంతనష్టము

లండను, జూను 17:— మధ్యధరాసముద్రంలో బ్రిటిషు యుద్ధనావల ముఠాలపైన విమానదళముల తైనాతీతోపాటు టూబ్రూకును, మాల్టాను సరకులను సామగ్రులను కొంతనష్టముతో చేర్చగల్గినవి.

మధ్యత్రోవలో సార్డీనియావద్దను, సిసిలీ వద్దను, పాంటెలేరియావద్దను క్రీటువద్దను, ఉత్తరాఫ్రికావద్దను శత్రువిమానాశ్రయములకలవు. అచటి శత్రువిమానాలను తప్పించుకొని బ్రిటిషు నావల ముఠాలు రాగలవు.

జిబ్రాల్టరునుంచి బ్రిటిష్ నావల ముఠాబయలు దేరినట్లుగా ఇటాలియనులకు జర్మనులకు ముందుగానే తెలిసినది. వారి విమానాలు సముద్రమార్గాన్నిముంతటను గస్తీ తిరిగి చూచుచుండెను. శత్రు విమానాలు బ్రిటిషు నావలను వెంటాడుచునే యుండెను. వీలైనంతి చేరువలలోనికి శత్రువిమానాలు వచ్చెను.

టోబ్రూకు ముట్టడి

టూబ్రూకులోని బ్రిటిష్‌సేనకు మధ్యధరాసముద్రమార్గముద్వారా సప్లయిలు రాకుండా నిరోధించి టూబ్రూకులోని బ్రిటిషుసేనను ముట్టడించవలెనని జర్మనులు ప్రయత్నించుచున్నారు.

కాని గజాలా ప్రాంతమునుండి వెనుకకు మరలిన బ్రిటిషు పటాలములు టూబ్రూకునకు చేరినవి. అందువల్ల టూబ్రూకులో సేన అధికమైనది.

లిబియాలో ఇటీవల జరిగిన యుద్ధమందు చాలా జర్మనుసేన నష్టమైనది. కాని, జర్మనుల కింకను అచట నిల్వసేన చాలాఉన్నది. బ్రిటిషుసేన ఇంకా ఎంత ఎక్కువగా అదనపు చేర్చబడునో దానినిబట్టి ముందు అచట జరుగబోవు యుద్ధపర్యవసానము నిర్ణయము కాగలదు.

ఇటాలియను యుద్ధనావలతో సంఘర్షణలేదు

ఇంతవరకు ఇటాలియను యుద్ధనావలను, మిత్రమండలి యుద్ధనావలకును సంఘర్షణ కలుగలేదు. అట్టి సంఘర్షణ జరుగనందా బ్రిటిషు విమానాలన్నూ, అమెరికను విమానాలన్నూ నివారించెను.

మధ్యధరాసముద్రప్రాంతములో మిత్రమండలి విమానబలము అంతకంతకు హెచ్చుచున్నది.

విమానయుద్ధము

కైరో, జూన్ 17:— జూను 15 తేదీని మధ్యధరాసముద్రమధ్యభాగమందు విమానయుద్ధము జరిగెను. 14 జర్మను విమానాలు పడగొట్టబడెను. మరికొన్ని జర్మనువిమానాలు దెబ్బతగిలెను.

ఇటాలియను యుద్ధనావపై బాంబులు

ఒక ఇటాలియను యుద్ధనావపై 23 పర్యాయములు సూటిగా అమెరికను విమానాలు దెబ్బకొట్టెను. మరొక ఇటాలియను యుద్ధనావపై 15 పర్యాయములు దెబ్బకొట్టబడెను. ఇది యంతియగు బ్రిటిషునావల ముఠాలు పోవుచుండగా మధ్యధరాసముద్రమధ్యభాగములో జరిగిన పోరాటము. ఒక ఇటాలియను క్రూయిజరు తగులజడెను. అటు పిమ్మట టార్పెడో ప్రయోగంవల్ల అది మునిగెను. అని మేజరు కాల్బెరగుగారు చెప్పిరి. వీరు 4 ఇంజనులు గల ఒక పెద్ద అమెరికను బాంబు విమానమును నడిపించిరి కొన్ని ఇటాలియను యుద్ధనావలు తప్పించుకొనిపోయినను అవి మరమ్మతు చేయబడుటకై 4 మాసములు పట్టును.

మాల్టాపై విమానదాడి

మాల్టాపై జూను 16 తేదీ మధ్యాహ్నం వరకు గత 24 గంటలలోను 3 శత్రువిమానాలు మాల్టామీద పడగొట్టబడెను.

ఇటాలియను యుద్ధనావలు

2 ఇటాలియను యుద్ధనావలు 4 ఇటాలియను డెస్ట్రాయర్లతో కలిసివచ్చెను. వాని పై బ్రిటిష్ విమానాలు, అమెరికను విమానాలు టార్పెడోలను ప్రయోగించెను.

శత్రుస్థావరములపై బ్రిటిష్ విమానదాడి

బెర్కా విమానాశ్రయం మీదను, బెర్గా విమానాశ్రయం మీదను, సోమవారం రాత్రి బ్రిటిష్ విమానాలు బాంబులు వేసెను. ఎలాడెం ప్రాంతంలోని మరికొన్ని శత్రుస్థావరముల మీదకూడా బాంబులు వేయబడెను. ఈ విమానదాడులనుండి 8 బ్రిటిష్ విమానాలు తిరిగిరాలేదు, కాని 5 గురు బ్రిటిష్ పైలట్టులు క్షేమంగానే యున్నారు.

(6-వ కాలము చూడుడు)

ఆంధ్రదేశ వార్తలు

ఆదవాణి

జూన్ 14:—శ్రీ గౌరా కృష్ణమూర్తి గారు, ఆదోని మునిసిపల్ చైర్మన్ గారి అధ్యక్షతను వైస్‌చైర్మన్ ఎన్నికలు జరిగినవి. శ్రీ ముడిగిరి ఖాజాహుసేన్‌సాహెబ్ గారు వైస్‌చైర్మన్‌గా ఎన్నుకోబడిరి. (స్వ. వి.)

రావిపాడు

తాడేపల్లిగూడెము, జూన్ 13:— రావిపాడు గ్రామమున వున్న 77 తాటాకు యిండ్లు, 9 పెంకుటిండ్లు, 11 పాకలు, 20 ధాన్యపు గాదెలు కాలిపోయెను. మొత్తము నష్టము రు. 42,970 లపైగా నుండునని అంచనా వేయబడెను. ప్రాణనష్టములేదు. (స్వ. వి.)

నిజాంపట్నం

జూన్ 15:—నిన్న సాయంత్రం నిజాంపట్నం జాలీబ్రదర్స్ అసోసియేషన్ దళము వార్షికోత్సవము బీచిబడ్డున ప్రత్యేక సభాశాలయందు జరుపబడెను. సభకు శిష్ట్లా లక్ష్మీనరసింహంగారు అధ్యక్షత వహించిరి. మహాసభను డాక్టరు కోటీశ్వరరావు గారు ప్రారంభించిరి. (స్వ. వి.)

తలతంపర

సీతారాంపురం, జూన్ 11:— నిన్నటిదినం యిచ్చటకు మైలుమారంలో నున్న బొబ్బిలి యెస్టేటు గ్రామం "తలతంపర"లో సగం గ్రామంకుపైగా ఆనగా సుమారు 150 యిండ్లవరకు పరశురామప్రీతి అయినది రు 15000 లకు పైగా ఆస్తికినష్టం సంభవించినటుల తెలియవచ్చుచున్నది. (స్వ వి.)

గుడివాడ

జూను 10:— పాతపేరగ్రహారమును, కైకలూరు తాలూకా ఒకగ్రామములో రూ 4000 లు విలువగల జవాహిరీని దొంగిలించినేరమునకై విచారణలోనున్న నొట్టుముక్కల రామరాజు అను ఖైదీ నాల్గు రోజుల క్రితం ఉదయము 9-30 గంటలకు బహిర్భూమికు తీసినప్పుడు పోలీసువారి స్వాధీనమునుండి తప్పించుకొని పారిపోయెను. ఇంకను యితడు పట్టుబడలేదు.

అమలాపురం

జూన్ 14:— 12-6-42 తేదీని శ్రీ కె. జి. బాబూరావుగారు, సబ్‌జడ్జిగారు విశాఖపట్టణం ట్రాన్స్‌ఫరు అయినసందర్భమున శ్రీ కన్యకాపరమేశ్వరీ వైశ్య సంఘము వారు అల్పాహారము కొసంగిరి.

పైసంఘమువారు అమలాపురంలో కన్యకామ్మవారి ఆలయమున్నూ, సత్రమున్నూ కట్టించుటకు పూనుకొనిరి. సదరు కార్యమునకుగాను దాదాపు 1 వేల రూపాయలు విరాళములు వసూలైనవి. (స్వ. వి.)

తాడికొండ

జూన్ 11:-స్థానిక భారతపుస్తకభాండాగారపు 28 వ వార్షికోత్సవము మొన్నటిదినం శ్రీ త్రిపురనేని వరసింహరావు చౌదరిగారి అధ్యక్షతను మహా వైభవముగ జరుపబడెను. శ్రీ కంగర వెంకటప్పయ్యగారు పతాకోత్సవం జరిపిరి. శ్రీ బిత్రా అంజయ్యగారు రవీంద్రుని పటమును బహిరంగపరచిరి. రవీంద్రుని పేరిట గ్రంథాలయమునకు నిర్మింపబడనున్న భవనమునకు శ్రీ కంగర హనుమయ్యగారు శంకుస్థాపన జరిపిరి. (ఉ. వి.)

భీమవరం

జూన్ 11:—భీమవరంలో గాంధీ బాలకృష్ణమూర్తిగారిచే నెలకొల్పబడిన బాజీ మెమోరియల్ బాడ్మింటన్ టోర్నమెంటు రెండవ సంవత్సరము ఫైనల్సు నేటిదినము జరిగినది. భీమవరం కుంగంధి మెమోరియల్ టీమునకు సర్వాపురం టీమునకు ఫైనల్సు జరిగినవి. సర్వాపురం టీమువారు ఆటయందు గెలిచిరి. రెండు టీములవారికిన్ని భీమవరం డిస్ట్రిక్టు మునసబుగారైన శ్రీ దాడి గోవిందరాజులు నాయుడుగారిచే బహుమతులు ఇవ్వబడెను. (స్వ. వి.)

భీమవరం

జూన్ 14:—భీమవరం హార్డింజ్ టౌన్‌హాల్ నూతన భవన ప్రవేశోత్సవము డిస్ట్రిక్టు మునసబు శ్రీ. టి. గోవిందరాజు నాయుడుగారి అధ్యక్షతను జరిగినది. టౌన్‌హాల్ పునర్నిర్మాణములో మిక్కిలి శ్రద్ధవహించి పనిచేసిరి. శ్రీ చెలికాని చెల్లారావు (డిప్యూటీ కలెక్టరు) గారిని మిక్కిలి ప్రశంసించిరి.

భీమవరం రెవన్యూ డివిజనల్ ఆఫీసరుగారయిన శ్రీ చెలికాని చెల్లారావుగారు యిచటనుండి బదిలీ కాబడినందున వారిస్థానే శ్రీ. ఇ. రామానుజదాసు నాయుడుగారు చార్జి తీసుకొనిరి. (స్వ. వి.)

కర్నూలులో పరిపంటనువృద్ధిచేయడం

ప్రభుత్వంవారికికొన్నిసూచనలు

జిల్లాకలెక్టరుతో కాంగ్రెసు కార్యదర్శి సంభాషణ

(స్వకీయవిలేఖరి)

నంద్యాల, జూన్ 14:— కర్నూలు జిల్లాయందు అవసరమగు బియ్యము సరఫరావిషయమున ప్రభుత్వము పోషణ మొనర్చుటకుగాను పరిపైరును ఎక్కువగా పండించవలయు నీతిబహుతులు, యితరులు సౌకర్యములు సంగి వ్యవసాయదార్లకు ప్రోత్సాహ మొసంగుటనుగూర్చి కర్నూలు జిల్లా కాంగ్రెసుసంఘ కార్యదర్శియగు శ్రీయుత నివర్తి వెంకటసుబ్బయ్యగారు గతి బుధవారంరోజున కర్నూలుజిల్లా కలెక్టరగు శ్రీయుత టి. యస్. రాజంఅయ్యగారిని ఆళ్లగడ్డయందు సందర్శించి విషయములను విశదముగా నివేదించిరి.

ప్రభుత్వప్రోత్సాహం

ఆయాప్రాంతములందలి పరిస్థితుల గమనించి అవసరమగు వసతుల సంగి స్థానికరైతులను ప్రోత్సహించినచో దప్ప ఆహారధాన్యము సెక్కువగా పండించ ప్రభుత్వమువారు ప్రారంభించియుండు పుద్యమము జయప్రదము గాజాలదనియు, 1938-39 సంవత్సరపు పరిపాలనానివేదిక ననుసరించి కర్నూలు కడప కెనాలుక్రింద 1,03,743 ఎకరములు సాగుజేయ అంచనా వేయబడియుండగా 87,828 ఎకరములు మాత్రమే రూగాణిగా సాగుచేయబడినవనియు, రైతులకుపుచితసౌకర్యములొసంగి ప్రోత్సహించుచో యితర విస్తీర్ణములను గూడా సాగుచేయుదురనియు దెలియపర్చిరి.

నీటిసప్లయి

పి. డబ్ల్యు. డిపార్టుమెంటు అధికారులు నీటిసరఫరాకాలువల మరమ్మతుల విషయమున శ్రద్ధవహింపక నిర్లక్ష్యమొనర్చుచుండిరనియు, కెనాలునీటిని పైర్లకు ఎక్కువగా రయితులు వుపయోగించుకుండుటకు అదియే ముఖ్యకారణమనియు దెలియపర్చిరి. ఆ విషయమున పెక్కు నిదర్శనములను వివరించిరి. చాపిరేవుల, పుసులూరు మున్నగు గ్రామములందలి రయితులు గత పెక్కు సంవత్సరములనుండియును, కాలువలను మరమ్మతుజేయించి నీటిసరఫరాలు నేర్పాటుజేయుమని తమపొలములను శాశ్వతమాగాణిగా రిజిస్టరు జేయించుకొనుదుమని ఎన్నిమార్లు విన్నవించుకొనినను ఆవిషయమున పి.డబ్ల్యు. కి. అధికారులు శ్రద్ధవహింపరైరనియు, కేనాలు పరిపాలనకు మిక్కిలి అభ్యాన్నముగా నుండుచున్నదనియు శ్రీ వెంకటసుబ్బయ్యగారు దెలియపర్చిరి. ఆవిషయములందు ఇకనైనను ఆధికారులు తగు శ్రద్ధగొని సరఫరా మరు వసతుల గావించుచో బాగుండునని రైతులు పరిపైరును పండింపగలరనిరి.

ఎరువు

అధికారులనుండి ఎరువాకు వుచితముగా రైతులు దెచ్చుకొనుటకును, నీటితీర్వు వాడ్జి తగ్గించియు, అధికులకు పర్మిట్లుయిచ్చుటకు రిజిస్ట్రారు డిపార్టుమెంటువారికి అధికారమొసంగియు, రిజర్వు అడవులందు పశువులను వుచితముగా మేపుకొను సౌకర్యమును ఈ సంవత్సరాంతమువరకును పొడిగించియు, రైతులకు సహాయపడవలసినదిగా కలెక్టరుగారిని కోరిరి.

కలెక్టరుగారు శ్రీనివర్తి వెంకటసుబ్బయ్యగారు చెప్పినదంతయును శాంతముగా నాలకించి విషయముల విచారించిన అనంతరము వుచితచర్య గైకొందుమని దెలియపర్చిరి.

చిత్తూరు జిల్లా రైతుసంఘాధ్యక్షుని జామీను విడుదల

చిత్తూరు, జూను 16:— సుమారు 2 మాసములక్రిందట అరెస్టుకాబడి తిరుపతి సబ్-జైలులో రిమాండులో నుంచబడిన చిత్తూరుజిల్లా రైతు సంఘాధ్యక్షులు శ్రీ ఎన్. వెంకటరామానాయుడుగారు 13-6-42 తేదీన దామల్ చెరువులో సభాంచేసి యుండిన జి. డబ్ల్యు. జాన్సు ఐ. సి. ఎస్. గారిచే వేయిరూపాయిల కిద్దరు నష్టపరుచు జామీనులపై విడుదల చేయబడిరి.

శ్రీ. కె. వరదాచార్యులుగారు శ్రీ నాయుడుగారి తరఫున వాదించిరి. (స్వ. వి.)

మామిడికుదురు

జూన్ 13:—స్థానిక వ్యవసాయ కూలీ సంఘమువారు సమావేశమై సంఘమునకు శ్రీ కాండ్రేగుల వరప్పయ్యగారిని ఏకగ్రీవముగ అధ్యక్షులుగ ఎన్నుకొనిరి. (ఉ. వి.)

వెలుగోడు కాల్పులకేసు

సబ్ డివిజనలు మాజిస్ట్రేటుగారి తీర్పు

సబ్ మాజిస్ట్రేటు చర్యపై తీవ్రవిమర్శ

(స్వకీయవిలేఖరి)

కర్నూలు, జూన్ 15:— కర్నూలు సబ్ డివిజనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటుగారగు శ్రీ టి. భాస్కరరావు నాయుడుగారు గత బుధవారంనాడు వెలుగోడు దొమ్మికేసులో తీర్పు చెప్పిరి.

ప్రాసిక్యూషను కథనము

ప్రాసిక్యూషను వారి కథనము ప్రకారము గత సంవత్సరము ఫిబ్రవరినెల 7 వ తేదీనాడు వెలుగోడు గ్రామములో నున్న హిందూముస్లింలకు, పీర్లను దేవరకాళ్లపై తీసుకొనిపోవు విషయమై కొట్లాటలు జరిగెను. (పూర్తి వివరములు ఆంధ్ర పత్రిక 941 సం॥ ఫిబ్రవరి 9 వ తేదీ పత్రికలో ప్రకటింపబడెను.)

తీర్పు

మేజిస్ట్రేటుగారు తమ తీర్పులో సబ్ మేజిస్ట్రేటు ఖాజా మెహిద్దీన్ సాహెబు యొక్కయు సర్కిల్ యిన్‌స్పెక్టరు శ్రీ. రామస్వామిగారియొక్కయు చర్యలను ఖండించుచు, ఇట్లు వ్రాసిరి:—

ఉభయం దేవరకాళ్ల చుట్టూరు తట్టీలు కట్టబడెను. అవే సాయంత్రం దేవరకొండ యుండి యుండిన హిందువులమతనమ్మకములకు యేలాటి యిబ్బందులు వచ్చియుండెరు, ముస్లింలు వచ్చి దీనికి వ్యతిరేకముగా తెలిపినపుడు తట్టీలను యెందుకు సబ్ మేజిస్ట్రేటు తీసివేసెనో కారణము తెలియకున్నది. యిటువంటి విషయముల లో ఆతను చాల జాగ్రత్తగా ప్రవర్తించి యుండవలసినదనియు అట్లుగాక తాను ముందుగా చేసిన నిర్ణయమును పాటించక అవకతవకలు చేసెను. యీ చర్యయె హిందువుల మనస్సులలో అనుమానములకు చోటిచ్చినందువల్ల దేవరకాళ్ళపై పీర్ల ఊరేగింపుకు అడ్డగించుట పోలీసులు దారిదీయుటకు రావలసి వచ్చుటబాగినది. సబ్ మేజిస్ట్రేటుగారు తట్టీ విషయమునే యుంచియుండి రాకపోకలు బందోబస్తును పోలీసులచే జాగ్రత్తగా చేయించియుండిన, పరిస్థితి నిజముగా యిట్లు యేర్పడియుండదు. సబ్ మేజిస్ట్రేటు క్రిష్ణపల్లి పక్కిరప్ప ప్రాణములకు లోల్పోయెనని యిద్దరు శాశ్వతముగా కురూపులగుట సంభవించినందువల్ల సబ్ మేజిస్ట్రేటు కార్యములపై తగు చర్య తీసుకొనబడునని నమ్ముచున్నాను.

శిక్షలు

ఆఖరున మేజిస్ట్రేటుగారు తుపాకిదెబ్బలతో కురూపులైన యిరువురు ముద్దాయిలు యెనిమిదిమందిని సంశయముపై వదలిపెట్టిరి. "సుబ్బన్న (2 వ ముద్దాయి) తన తమ్ముని వెనుకకొనుచు పోయినపుడు తనకాలిపై తుపాకిదెబ్బ తగిలినదనియు, అందువల్ల అతనికాలు నరికివేయబడినదిగాన అతను నిజముగా దొమ్మిలో పాల్గొనియున్నచో అతనికి జీవితపర్యంతము నిజముగా తగుమైన శిక్ష లభించినదరి. పుల్లన్న (1వ ముద్దాయి) తన పిల్లలను వెనుకకుచు బయటికివచ్చి తనకుడిచేయిపై తుపాకిదెబ్బ తగిలి చెయ్యి ఉపయోగము లేకపోయినది. గత సంవత్సర పోలీసులకు సహాయముచేసి వెంకటేశ్వరప్రభుమతి గాపొందిన నాగిరెడ్డి (28 వ ముద్దాయి) యీసారి వారిపైనను మేజిస్ట్రేటుపైనను రాళ్లు తవ్వినాడని చెప్పుట విశ్వసించుట అనుమానముగానున్నది. ఈ సంశయముపై ముద్దాయిలను విడుదల జేసి కేవలము 18 ముద్దాయిలు దోషులుగా భావించి ఐ. పి. సి. 147 మరియు 332 సెక్షను 149 సెక్షనులు కలిపి వారిపై దోషనిర్ధారణచేసిరి.

17 వముద్దాయి తప్ప మిగతవారికి ఒకసంవత్సరము కఠినశిక్షయు మొదటిసెక్షను క్రిందను, రెండవసెక్షనుక్రింద ఆరునెలలు కఠినశిక్షయను, శిక్షలను ఒకేమారుగా అనుభవించునట్లు తీర్పు చెప్పిరి. 17 వ ముద్దాయి 18 సంవత్సరములు మాత్రము వయస్సు గనుక బోర్‌స్టల్ స్కూలులో రెండేండ్లు ఉండవలసినదనిరి.

ముద్దాయిల తరఫున శ్రీయుత ఏ. రామకృష్ణారెడ్డిగారు వాదించిరి.

గుంటూరుతాలూకా యువజన వైజ్ఞానిక మహాసభ

పెదకండ్లపూడి, జూన్ 12:— పై సభలు ఈ నెల 9, 10 వ తేదీలలో శ్రీ యం. రాధాకృష్ణగారి అధ్యక్షతను ఇచ్చట జరిగినది. శ్రీ టి. వెంకటేశ్వరరావుగారు సభను ప్రారంభించిరి.

ఈ క్రిందివారిని కార్యవర్గముగా నెన్నుకొనిరి. డి. యజ్ఞనారాయణగారు, అధ్యక్షులు, వై. కే. ఎస్. ప్రకాశరావుగారు, ప్రధాన కార్యదర్శి, జాన్‌కర్ల పాంబయ్యగారు సహాయ కార్యదర్శి. (ఉ. వి.)

జిల్లాబోర్డులపై ప్రభుత్వపు దాడి

శ్రీ కళా వెంకట్రావుగారి అధిక్షేపణ

బెజవాడ, జూను 15:— ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావు యం. యల్. ఏ. గారు ప్రకటనలో వ్రాయుచున్నారు.

పలహారార్థ ప్రభుత్వం అమలులో వచ్చినప్పటినుండి ఆంధ్ర దేశము నలుమూలల జిల్లా బోర్డులలో మూడింటి పని ప్రభుత్వము యిప్పటికి రద్దుచేసినది. ప్రభుత్వం యిటీవల గుంటూరు జిల్లాబోర్డుపై చర్య తీసుకొనెను. ఈ జిల్లాబోర్డులను ప్రభుత్వము రద్దుచేయుటకు న్యాయమైన కారణములు కన్పించవు జాతీయ నాయకులను శిక్షించుటకు రక్షస్తూ అనంతపూరు జిల్లాబోర్డు తీర్మానం చేసినదనే కారణమున ప్రభుత్వం దానిని రద్దుచేసెను. ఆనాయకులను యిపుడు ప్రభుత్వంవారే విడుదల చేసినప్పటికిని ఆ శిక్షలట్ల అసమ్మతి దెలిపిన జిల్లాబోర్డు నను రద్దుచేసిన ఉత్తరవును మాత్రము మార్చలేదన్నారు. రద్దుచేసిన బోర్డులపరిపాలన జిల్లాకలెక్టరు, ఒక డిప్యూటీ కలెక్టరు నను ప్రత్యేకోద్యోగిగా నియమించి ఆతని సహాయ్యంతో సాగిస్తున్నారు. ఇదేరీతిగా యిపుడు గుంటూరుజిల్లాబోర్డు కూడా న్యాయమైన కారణములేక రద్దు చేయబడినది. వెనుక 6 నెలలక్రితం ప్రభుత్వంవారు గుంటూరుజిల్లాబోర్డు రద్దుచేయవలసి అవసరమునకు కారణములు దెలుపుతూ నొక నోటీసును బోర్డువారికి జారీ చేసిరి. అప్పుడు బోర్డువారు ప్రభుత్వానికి తగు సమాధానము నుంచి రాయబారం మూలమున దెలుపుకొన్నప్పటికి గవర్నరుగారు ఆ విషయమై ఆలోచిస్తామని చెప్పికూడా తుదకు ప్రభుత్వోద్యోగుల సలహాను త్రోసివేయక జిల్లాబోర్డును రద్దుచేయుటకు ఉత్తరవు చేశారు. న్యాయస్థానమున యీ విషయమై విచారణ జరగేయడం ప్రభుత్వంచేసిన ఉత్తరవు సరికాదని తీర్పు కలుగగలదని నాకు గట్టినమ్మకం కలదు ఏమైతేనేమి, ఈ రోజులు ప్రజాస్వామ్యులకు మంచిరోజులు కావు.

పేటేరు చేనేతవారిశ్రామికుల సమ్మె ముగింపు

తేనాలి, జూన్ 12:— అఖిల భారత చరఖా సంఘముయొక్క పేటేరు బ్రాంచిలో నేయుచున్న చేనేత పారిశ్రామికులకు 1-6-42 నుండి గజము 1 కి 0-0 6 మజూరీ కోతి అమలు పరిచినందున మామూలు పద్ధతినే మజూరీ ఇవ్వవలసిందిగ చరఖా సంఘమువారిని కోరుచూ చేనేత పారిశ్రామికులు వస్త్రముల నేయుట విరమించి సమ్మెను ప్రారంభించిరి. చెన్నరాష్ట్ర చేనేతపారిశ్రామికుల సంఘము వారికి అఖిల భారతచరఖా సంఘము, బందరువారికి జరిగిన ఉత్తరప్రత్యుత్తరముల ఫలితముగా నన్న చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికుల సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగారు పేటేరు విచ్చేసి సమ్మెలో పాల్గొన్న చేనేత పారిశ్రామికు లందరును, పేటేరు గ్రామ చేనేత పారిశ్రామిక సంఘపు యాజమాన్యమున సమావేశపరచిరి. చర్కాసంఘమువారు ప్రస్తుతమునకు 30-6-42 వరకు మజూరీ కోతి లేకుండగా మామూలు మజూరీ యిచ్చుటకు అంగీకరించినందున సమ్మెను విరమించవలసినదని కోరిరి. ఆహారపదార్థముల ధరలు విధముగా హెచ్చుధరలలో నుండుటంకారణమును, యీ మామూలు మజూరీలు యిచ్చుటకుగాను రాష్ట్రసంఘమువారు కృషి చేయవలెనని కోరుచు పారిశ్రామికులు సమ్మెను నిలుపుదల చేయుచూ పని ప్రారంభించుటకు నిశ్చయించిరి. (స్వ. వి.)

ఆంధ్రరాష్ట్ర ఆదిమాంధ్ర మహాసభ

తేనాలి, జూన్ 18:— పదకొండవ ఆంధ్రరాష్ట్ర ఆదిమాంధ్ర మహాసభ 24 6-42 బుధవారము ఉదయము తేనాలిలో జరుగును. ఇల్లారి వాస్తవ్యులు శ్రీ డి. గోవింద దాసు, యం. ఎల్. ఏ గారు మహాసభాధ్యక్షత వహించెదరు. శ్రీ వేముల కూర్మయ్య గారు ప్రారంభోపన్యాసము గావింతురు. శ్రీ కల్లూరి చంద్రమౌళి, బి. ఎస్. సి. గారు ఉపన్యసింతురు.

ఆంధ్రరాష్ట్ర వ్యవసాయ సేవకుల మహాసభ

ద్వితీయ ఆంధ్ర రాష్ట్ర వ్యవసాయ సేవకుల మహాసభ 24—6—42 వ తేదీ బుధవారము సాయంత్రము తేనాలిలో జరుగును. గుడివాడవాస్తవ్యులు శ్రీయోగిగూడూరి రామచంద్రరావు పంతులుగారు అధ్యక్షతవహింతురు. తేనాలి పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ రావి చక్రపాణినారాయణ చౌదరి బి. ఎ. గారు ప్రారంభోపన్యాసము గావింతురు.

ధాన్యం కంట్రోలు ఆర్డినెన్సు

లైసెన్సుయిచ్చే విధానం

మదరాసు, జూన్ 17:— ప్రభుత్వప్రకటన యిట్లు గలదు:— గోధుమలు, గోధుమపిండి, (రవ, మైదాపిండి, సుజిపొట్టు) బియ్యం, ఇతర ధాన్యాల కంట్రోలు ఆర్డరు యీరాష్ట్రములో జూను 22 వ తేదీనుండి అమలు లోనికి వచ్చును.

ఈ ఉత్తరవు అమలుజరిగిన పిమ్మట, తినుబండిధాన్యములు పండించువారు తప్ప యితరు లెవ్వరు రాష్ట్రప్రభుత్వంవారు యిచ్చు లైసెన్సులేనిది కొనుటగాని విక్రయించుటగాని, నిలువయుంచుటగాని, టోకువ్యాపారం చేయరాదు. ఒకరికద్దు యింకొకరు 20 మణుగులకుపైగా ఒకేసారి కొనుట టోకువ్యాపార మనిపించుకొనును. ఇంకొకరి తరఫున కమీషను ఏజెంటుగా యితరులకొన్నాగూడ టోకువ్యాపారం చేసినట్లేయగును.

ఇండియాప్రభుత్వమువారు నిర్ణయించిన విధానములో దరఖాస్తు పెట్టుకోవలెను. తాసీల్దారులు, డిప్యూటీతాశీల్దారులు, కలక్టరుల కచేరీలలోను, వాణిజ్యసంఘముల కార్యాలయములందును యీఫారాలు లభించును. అచ్చుఫారము దొరకక్కపోయినచో వ్రాతమూలకముగా దరఖాస్తు పెట్టుకోవచ్చును.

వర్తకులకు లైసెన్సులు యిచ్చుటకు విదురుగు గ్రేయిను కంట్రోలు, ఆఫీసరులు నియమింపబడిరి. వారికి లైసెన్సుకొరకు దరఖాస్తులు పంపవలెను. వారెక్కడనుండురంటే:

బెజవాడ— విశాఖపట్నం, తూర్పు గోదావరి, ప. గోదావరి, కృష్ణ, గుంటూరు జిల్లాలకు.

మదరాసు—మదరాసు, చంగల్పట్టు, జిల్లాలు, ఉత్తరఆర్కాడు, చిత్తూరు జిల్లాలు.

తిరుచునాపల్లి-ద. ఆర్కాడు, తంజావూరు, తిరుచునాపల్లి, మధుర, రామ్నాడు, టిన్నెవెల్లి.

కోయంబతూరు-సేలం, కోయంబతూరు, నీలగిరి, మలబారు, ద. కనరా.

కడప-కడప, కర్నూలు, అనంతపూరు, బళ్లారి జిల్లాలు.

రాకపోకలు

మదరాసు, జూన్ 18:— టి. జి. రూథర్‌ఫర్డు, ఆక్టైజగుగారు నిన్న రాత్రి బెంగుళూరు పోయిరి.

సి. రాజగోపాలాచారిగారు నేడుదయం వార్ధాకు పోయిరి.

గౌ॥ బి. పాంబయ్యగారు నిన్నరాత్రి పూరీప్యాసింజరులో బెజవాడకు వెళ్లిరి.

ఉద్యోగుల మార్పులు

డి॥ బి॥ ఎ. లక్ష్మణస్వామి ముదల్యారుగారు సెలవునుండి రాగానే మెట్రిక్ టీ ఆస్పత్రి సూపర్నెంటుగను, మెడికలు కాలేజి ప్రిన్సిపాలుగాను నియమింపబడిరి.

వసంతకుసుమాకరం
రసాయనము ప్రమేహరోగములకు
తు 1 కి రూ 30.
ఆర్యరసాయనశాల, ముక్తా

గర్భ నివారణకు, దంపతి-సుఖ, పాని లేకుండా, నిశ్చయముగా పనిచేయును. శాశ్వతముగా అరుటకు రు. 4-4-0. తాత్కాలికముగా 6 మాసములకు రు. 1-4-0 ప్రసవము, దులభమయిన ప్రసవము 24 గంటలలో పూర్తిప్రసవము. వెల రు. 2-5-0. శాంతార్థుడాద తీసికొనుటకు. పారితోషికపర్తు మార్కు కరపత్రముకు చూడుడు. బాబులు యింగ్లీషులో వ్రాయును.

బహిష్టు

KAVIRAJ M. KAVYATIRTHA (Jalpaiguri)
Branch:70, CORNWALLIS ST., Calcutta.

ఆకసము
ఆక్రమించి
గెల్వాండుడు!
గవర్నరు
యుద్ధనిధికి
చందా నొసంగి
విమానములను
అధికముగా
చేర్పించుడు!

HOW to become a first-class technician IN THE SERVICES!

THE ROYAL INDIAN NAVY
INDIAN ARMY
THE INDIAN AIR FORCE

Excellent opportunities exist for young men who wish to learn a useful trade.

The training is entirely free, and good wages are paid right from the start. No previous experience is required and many trades are taught, including those of carpenter, fitter, electrician, wireless operator and other specialist trades according to the Service joined.

On enrolment in the Navy, Army or Air Force and on posting to a Service Training Centre for further training, free food, clothing and accommodation are given and various special allowances are also available.

HERE IS YOUR CHANCE TO LEARN AN EXPERT TRADE WHICH WILL EQUIP YOU FOR THE FUTURE.

Don't waste time. The sooner you begin the sooner will you qualify for promotion and advanced pay and allowances.

CALL TODAY AT YOUR NEAREST TECHNICAL RECRUITING OFFICE.

THEY ARE AT THESE FOLLOWING ADDRESSES:—

AHMEDABAD, Lal Darwaza, Mirzapur Road,
AMBALA CNATT, 31 Alexander Road, Near Butchery.
BANGALORE Cornwallis Barracks, Trinity Road.
BELGAUM Old Telegraph Office Bangalow No. 39.
BOMBAY Esplanade Maidan (North), Dhobi Talao, Bombay No. 1.
CALCUTTA 3, May Road, Hastings.
CAMPBELLPORE
COIMBATORE Trichy Road.
DELHI No. 1, Lothi n Road, Kashmere Gate.
JHELUM Jada Road,
JULLUNDUR CANTT. No. 1, Cantonment.
KARACHI SADDAR 10/1 Fowler Lines.
LAHORE 30 Davis Road,
LUDHIANA Sheepshank Road,
LUCKNOW Eastern Area, Hazratganj.
MADRAS Pudupet Lines, Pudupet, Mount Road P. O.
NARAYANGANJ Tan Bazar.
NAGPUR Assembly Rest House.
PATNA Exhibition Road.
PESHAWAR CANTT. Jamrud Road.
POONA Staunton Road,
RAWALPINDI 125, Market Road.
SARGODHA No. 2, Civil Lines.

ఆంధ్రా॥ కాంగ్రెసు సంఘ సభలు

నలాపురంలో ఏర్పాటులు

అమలాపురం, జూను 18:—

ఇక్కడ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ సభలు జరపటానికి ఏర్పాట్లన్నియు పూర్తి అయినవి. సభ్యుల విడిదికిగాను స్థానికబోర్డు హైస్కూలు భవనం తీసుకొనబడినది అక్కడే సభ్యులకు భోజన ఏర్పాట్లు కూడా చేయబడియున్నవి పరిక్షంగు కమిటీ సభ యీవాళ మధ్యాహ్నం జరుగును సభ్యులు యింకా వస్తూనేయున్నారు. ఈ వాళ ఉదయం పడినవాన వారికి కొద్దిగా యిబ్బంది కలిగించెను.

రాష్ట్ర కాంగ్రెసుసంఘ సభ కోనసీమ యందు అమలాపురంలో జరుగుట కిదియే మొదటి పర్యాయము. అతిథుల సౌకర్యమునకు తగు ఏర్పాట్లను చేయుటకు కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు శక్తివంచనలేక ప్రయత్నించేస్తున్నారు.

నందకోయిలూరు ఏ. ఐ. సి. సి. ఇన్స్పెక్టరు యిక్కడ మకాముచేస్తున్నారు నిన్నసాయంత్రం వారు బహిరంగసభలో ఉపన్యసించారు. (స్వ. వి.)

అడ్రసు మార్పు

ప్రస్తుతయుద్ధపరిస్థితులచే కాకినాడ కాక డాక్టరు లంక రామారావుగా ఆఫీసు తాత్కాలికముగా తణుకు మార్చబడినది. హోమియోపెథిక్ హాలు, పేట్టారు రోడ్డు, తణుకు.

నోటీసులు

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకా కేలంగిగ్రామములోని తుమ్మపల్లి మాణిక్యంబోర్డు మాధ్యమిక పాఠశాల తాలూకు ధర్మాధారపు ఆస్తియ 11-28½ఎకరల పల్లపుభూమిని, 1942-43 సంవత్సరము లగాయతు 5 సంవత్సరములు కవులుకు ఇచ్చుటకుగాను సదరు తణుకుతాలూకా తిరుపతిపురం గ్రామంలోని రామాలయమువద్ద ది 25-6-42 తేదీ ఉదయం 8 గంటలకు వేలము జరుపబడును.

మరా:-వేలములో పాల్గొనదలచినవారు ఆస్తి వివరములు, వేలముయొక్క కవులు యొక్క షరతులు అతిథి మకాంలో కలెక్టరుగుండు రేంజి ఆఫీసరుగారిల్ల తెలిసికొనవచ్చును.

తుమ్మపల్లి గోదావరిజిల్లాబోర్డు, తణుకు - పేటారు. ది 8-6-42 } (Sd) ఎం. రంగయ్య, అధ్యక్షులు.

విశాఖపట్టణము డిస్ట్రిక్టుబోర్డు

"జిల్లాబోర్డు యాజమాన్యములో నున్న కొన్ని ఉన్నత ప్రాథమిక పాఠశాలలలో నీ దిగువ నుదహరించిన చేతిపనులు నేర్పుటకు అర్హతపొందిన ఉపాధ్యాయులు కావలయును. దరఖాస్తులు ఈ ఆఫీసుకు సం॥ 1942 జూన్ నెల ఆఖరులోగా పంపవలయును."

1. దారము వడకుట, బట్టలు నేయుట (Spinning and Weaving)
2. బట్టలు కుట్టుట (Tailoring)
3. వడ్రపుపని (Carpentry)
4. తోటపని (Gardening)
5. బట్టలకు అద్దకము నేర్పుట (Dyeing)
6. వెత్తపు అల్లికపని (Rattan Work)
7. నవారు నేయుట (Tape Weaving)
8. తాడులు తయారుచేయుట (Rope Work)
9. పట్టు తయారుచేయుట (Sericulture)
10. కంచుపని (Bell-metal Work)
11. వెత్తముల పని (Cane Work)
12. అల్లికపని (Lace Work & Embroidary)
13. లక్కసామానులు తయారుచేయుట (Lac Work)

President,
District Board, Vizagapatam.

లకోటా ప్రశ్నలు

అయిదు ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీళ్లువేసి పంపిన దేవీ మహిమచే ఫలితములను వ్రాసి మీ సీళ్లకవరు సహా పంపుటకు రు. 1-8-0. శ్రీ సరస్వతీ జ్యోతిషాలయం, తెంపుల్ స్ట్రీట్, కాకినాడ.

చ్యవనప్రాసలేహ్యం

తుమ్మ, దుర్బలత్వము, దగ్గు, కఫము మొ॥ వాటిని అణచి గక్తవృద్ధినిచ్చును. తు॥ 20 ఔన్సులకు 1/4 బాటిలి ప్రత్యేకము. పి. శ. ఏ. అందు కో, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా

మహాత్ముని నూతనోద్యమం

(1 వ పేజి తరువాయి)

మహా - జపానుసేనలు మా దేశంలో ప్రవేశించకుండా మేము నిరోధించము. మా దేశీయులు వారి కేవిధమైన సహాయము చెయ్యరు జపానువారు క్రూరరాక్షసుల వంటివారెగనక ఇండియాలోవున్న 40 కోట్లమంది ప్రజలను కూడా నరికిపారేస్తారని మీరనవచ్చును. అది కూడా అహింసా విధానమునకు విజయమనే నేనంటాను. నే నీలాగంటే మీకు నవ్వు వస్తుందని నే నెరుగుదును. ఇదంతా వట్టి పిచ్చిపూహ, అని మీరంటారు. వకవేళ మీ కీలాగు అనకపోయినా ఇది అతిమానుషమైన విషయం అని తప్పకుండా అంటారు. మీకిలాగు అనడం సహేతుకమే అని నేనంగీకరిస్తాను. జపానువారుచేసే దారుణవధలకు వంకకుండా నిలబడడానికి అత్యధికమైన స్థైర్యం వుండవలెను. ఇండియాలోని ప్రజలలో యిటువంటి స్థైర్యం కలవారిసంఖ్య మిక్కిలి తక్కువగానైనా వుండవచ్చును. అప్పుడు మా దేశీయులు జపానువారికి లొంగిపోవడమె తటస్థించవచ్చును జపానువారి పాలనకు మేము లోబడివుండవలసిన స్థితి కూడా కలుగవచ్చును. బ్రిటిషువారి పరిపాలనలో మాకు కలిగి వచ్చుస్థితికంటే చాలా అధమమైన దుస్థితియె జపానువారి పాలనలో మాకు కలుగవచ్చును. మన మిప్పుడు కేవలము సిద్ధాంతమును గురించి మాత్రమె చర్చిస్తున్నామన్న విషయమును మీరు మరువగూడదు.

అరెస్టులవల్ల ప్రమాదం

ప్రశ్న:—మిమ్ములను నెహ్రూగారిని కోరితనువారు అరెస్టుచేస్తారని మేము విన్నాము. వారాలాగుచేస్తే మీ వుద్యమము అంతరించిపోదా?

మహా:—వారు మమ్ములను అరెస్టుచేస్తే ప్రజలందరు యింకా చాలా అధికమైన వుత్సాహముతో పనిచేస్తారు. బ్రిటిషువారు వడవరకు జపానువారితో యుద్ధము చేసినా హానినా మేము జపానువారికి సహాయము చెయ్యము. మా దేశంలో యిప్పుడు కూడా చాలామంది బ్రిటిషువారికి చాలా సహాయం చేస్తూనే వున్నారు. వీరు యిటుపైన కూడా బ్రిటిషువారికి సహాయం చేస్తూనే వుంటారు. జపానువారి కెవరూకూడా సహాయం చెయ్యరు. బ్రిటిషువారి కెవరూ నిరోధమున కలిగించరు.

అమెరికా సేనలు

ప్రశ్న:—అమెరికాసేనలు మీకు సహాయము చేయుటకు ఇండియాకు వచ్చాయి.

మహా:—ఇవి మాకు అవసరము లేదు. బ్రిటిషవల్ల గ్రామాలలో లక్షలకొలది ప్రజలు తమ యిళ్లను వదలి పోవలసివస్తూ వున్నది.

ప్ర: అమెరికా టెక్నిషియన్లు మిషను వారు ఇండియాకు వచ్చి అన్నిసంగతులను తెలుసుకొని రిపోర్టును ఇండియా దొరతనమువారికి పంపారు. దీనిని గురించి మీ రేమంటారు?

మ: ఈమిషను జాయకుడైన గ్రాడిగారున్నూ నేనున్నూ చాలా స్నేహభావముతో మాట్లాడాము. అమెరికాలో నాకు స్నేహితులైనవారు వేలకొలదిగా వున్నారని నేను చెప్పజాలను గాని వందలకొలదిగా వున్నారని నేను చెప్పగలను. అమెరికావారిపట్ల నాకు ప్రతికూలభావము లేదు. భారతీయులు కోరకుండానే ఇండియాలో అనేకసంగతులు జరుగుతున్నాయి. అందువల్ల నీటివిషయంలో దేశీయులకు అనుమానాలు చాలా అధికముగా వున్నాయి. మా కళ్లయెదుట జరుగుతూ వున్న విషయాలను మేము యెలాగు చూడకుండా వుండగలము? దూసిన తరువాత యెలాగు వైరాగ్యమును పూనగలము? ఏది యెలాగు పోతే ఏమి అని మేము శాంతంగా వుండడం యెలాగు సాధ్యమవుతుంది?

గ్రామాలలోనుంచి ప్రజలను వెళ్లగొట్టుట

యిప్పుడు అనేకప్రాంతాలలో గ్రామాలలో వుండే ప్రజలనందరిని అధికారులు వెళ్లగొట్టేసి ఆ ప్రాంతాలను సైనికశాఖవారికి వశపరుస్తున్నారు. అలాగు వెళ్లగొట్టబడిన ప్రజలకు యేవిధమైనసహాయమూ చెయ్యడము లేదు.

బర్మా రక్షణార్థుల దుర్గతి

బర్మానుంచి కాలిదారిని యిండియాకు బయలుదేరినవారిలో అనేకవేలమంది కాకపోయినా వెళ్లవందలమంది దారిలో తినడానికి తిండి తాగడానికి నీళ్లులేక చనిపోయారు. బలికి రాగలిగినవారుకూడా అధికారుల జాతి పక్షపాత విచారానికి బలి అయినారు. ప్రపంచంలో యింతటి దూరవస్థ మరేజాతివారికి కూడా కలగలేదు.

ప్రశ్న:—మీరు బ్రిటిషు సేనలను గురించి ఆలోచిస్తున్నారుగాని అమెరికా సేనలను గురించి ఆలోచించుట లేదు.

మహా:—బ్రిటిషు సేనలైనా అమెరికా సేనలైనా కూడా పద్ధతిలో యేమీ తేడాలేదు. పద్ధతి అంతా వక్కటే.

నాజీవితకాలంలో అది జరుగుతుంది

ప్రశ్న:—బ్రిటిషువారు మీ సలహాను వింటారన్న ఆశ మీకు వుందా?

మహా:—ఆ ఆశలేకుండా నేను చనిపోను. నాకు భగవంతుడిచ్చిన చాలా దీర్ఘమైన ఆయుర్దాయము నిచ్చినయెడల నా జీవితకాలంలోనే అది జరుగుతుంది. నేను కూడా దీనిని చూడగలుగుతాను నా సలహాప్రకారము చేయుటకు బ్రిటిషువారు మనఃపూర్వకంగా అంగీకరించనియెడల యీయుద్ధములో విజయమును బడయుటకు వారర్హులు కారనే నేనంటాను.

జపానుమీద యుద్ధం ప్రకటిస్తారా

ప్ర—ఇండియాకు స్వాతంత్ర్యమివ్వనట్లైతే భారతీయులు జపానువారిమీద యుద్ధమును ప్రకటిస్తారా?

మ—భారతీయులు జపానువారిమీద యుద్ధమును ప్రకటించవలసిన అక్కరలేదు. భారతీయులు బ్రిటిషు మిత్రమండలిలో మనఃపూర్వకముగా చేరుతారు. గాంధీగారును బాకీని చాలా ఆలస్యముగా తీర్చినాకూడా బదులిచ్చినవాడు చాల సంతోషిస్తాడు. అలాగే యిప్పటికైనా బ్రిటిషువారు ఇండియాకు స్వాతంత్ర్యము నిస్తే భారతీయులు వారిపట్ల మిక్కిలి కృతజ్ఞులుగా వుంటారు. ఇది మానవ స్వభావము.

అప్పుడు మీ అహింసా సిద్ధాంత మేమవుతుంది?

మ:— ఇండియాలోవున్న 40 కోట్ల మందికికూడా అహింసయందు నమ్మకంవుందని నేను చెప్పడములేదు. ఇండియాలో విద్యాధికులలో అత్యల్పసంఖ్యాకులకు మాత్రమే అహింసయందు నమ్మకంవుంది. కోరులేనికోట్లకొలదిసామాన్యప్రజలంతా సహజంగా అహింసానిరతులె. కాని వారేమీ చేయలేరు ప్రధానమైన పరీక్షసమయంవచ్చినప్పుడు వారు తమవిధిని నెరవేర్చలేకపోవచ్చును. వారు నెరవేరుస్తారని నేను నిర్ధారణగా చెప్పలేను. ఇప్పుడు ఇండియాలో అహింసయందు నమ్మకముగల విద్యాధికులందరిని బ్రిటిషువారు బలహీనులుగానే భావిస్తున్నారు.

నేను కేవలము న్యాయముపైనే ఆధారపడి యీలాగు బ్రిటిషువారిని కోరుతున్నాను. నేనొక నైతికపథమునుంచి యీలాగు ప్రకటిస్తూ వున్నాను. బ్రిటిషువారు భౌతికపథములోనుండి అతిసాహసముతో అన్నిటికి తెగించి పనిచేయుట కిదివరకెన్నడూ వెనుదీసియుండలేదు. గనక వారిప్పుడు నైతికపథములో నుండి యీవక్క సారి మాత్రము అతిసాహసముతోను, తెగువతోను "నేడు ఇండియాకు స్వాతంత్ర్యమివ్వబడెను" అని ప్రకటించాలెనని నేను కోరుతున్నాను.

ప్రశ్న—అప్పుడేమి జరుగుతుంది?

అప్పుడేమి జరుగును

మ—ఇండియాలో అరాజకముయేర్పడుతుంది. తుక్కులు కొట్లాడినట్లు అన్నిపార్టీలవారు కొట్టుకోవడమో లేక పుచిత్జ్ఞతతో తమ బాధ్యతను గుర్తించి సమాధానపడడమో యీ రెండిటిలో యేదో వకటి జరుగుతుంది.

ప్ర-ఇండియా స్వతంత్ర దేశమని బ్రిటిషువారు తెలిసే నిమిత్తము ప్రకటించవలెను.

కపటనాటకం

మ:-ప్రపంచానికంతటికి తెలిసేనిమిత్తము ప్రకటించవలెను. తక్షణమే ఇండియాలో సేనల నన్నిటిని రద్దుచేయవలెను. సాధ్యమైనంత త్వరలో వారు ఇండియానుంచి వెళ్లిపోవలెను.

మరి వక సూచన

"లేదా మేము యుద్ధం ముగిసిన తరువాత ఇండియానుంచి వెళ్లిపోతాము. మాకు భారతీయులు సహాయము చేయనక్కరలేదు. మేము ప్రజలమీద పన్నులను వెయ్యము. ప్రజలను సేనలో చేర్చము. భారతీయులు మనఃపూర్వకంగా చేసే సహాయము నయాత్రమే మేము స్వీకరిస్తాము." అని యిప్పుడు బ్రిటను దొరతనము వారు ప్రకటిస్తే చాలును. ఆనాటితోనే ఇండియాలో బ్రిటిషువారి పరిపాలన పూర్తియవుతుంది. ఇప్పుడు జరుగుతున్నదంతా వట్టి కపటనాటకమె అంతా బూటకమె. ఇది అంతరిస్తేగాని నూతన క్రమము యేర్పడదు.

ఇండియావంటి వక మిక్కిలి గొప్పదేశమునకు తమ ఆధీనంలో వుంచుకొని బ్రిటిషువారున్నూ అమెరికావారున్నూ "ప్రపంచములో స్వాతంత్ర్యమును ప్రజాప్రభుత్వ విధానమును స్థిరపరుచుటకే మేము యుద్ధము చేస్తున్నాము" అని ప్రకటించడము పరిహాసాస్పదము కాదా?

అమెరికావారు చేయవలసిన పని

ప్ర:-ఇండియాకు స్వాతంత్ర్యము లభించుటకు అమెరికావారేమి చెయ్యగలరు?

మ—మీరు వెంటనే ఇండియాకు స్వాతంత్ర్యము నిస్తే గాని మేమిటుపైని యుద్ధములో యేవిధమైన సహాయమూ చెయ్యము అని అమెరికా దొరతనమువారు నిమ్కర్షగా బ్రిటనుదొరతనంవారికి తెలియజేయవలెను. ప్రతి విషయంలోను బ్రిటను దొరతనము వారికి పుడు అమెరికా దొరతనము వారి సహాయం ముఖ్యావసరమై వున్నది. అమెరికావారు కోట్లకొలదిగా ధనమునియ్యవలెను వందలకొలదిగా ప్రవీణులను పంపవలెను. గనక ఈలాగు కోరుటకు అమెరికాకు అధికారం వుంది. అమెరికా వారిప్పుడీలాగు చెయ్యకపోతే బ్రిటిషువారు భారతీయులకు చేసూవున్న అన్యాయములో అమెరికావారుకూడా భాగస్వాములవుతారు. వీరీలాగు చెయ్యకపోతే మాది ధర్మపక్షం, దర్మనీవారిది అధర్మపక్షం అని చెప్పుకొడానికికూడా వీరికి నైతికమైన అధికారం కలగదు.

పసిఫిక్కు యుద్ధమండలి సమావేశం

ప్రస్తుత పరిస్థితులు పరిశీలింపబడెను

వాషింగటన్, జూన్ 17:—

అమెరికాలో వాషింగటను నగరమందు పసిఫిక్కు యుద్ధమండలి సమావేశం జరిగెను.

ఆస్ట్రేలియాలో మిత్రమండలి సేనలకు ఆధిపత్యం వహించిన జనరల్ మాకార్థరుగారు ఆస్ట్రేలియా ప్రధానియగు కర్టిను గారితోను ఆస్ట్రేలియా సైనికశాఖా మంత్రియగు ఫోర్డుగారితోను, మాట్లాడిన పిమ్మట, పసిఫిక్కు నైరృతి ప్రాంతపు మెట్ట పటాలముల సైన్యాధిపతియగు సర్ థామస్ బ్లామీగారితో చర్చించిరి. కోరలు సముద్రములోను మిడ్వే దీవివద్ద జరిగిన నౌకాయుద్ధములోను అలూషియను దీవులవద్ద జరిగిన నౌకాయుద్ధములోను మిత్రమండలికి కలిగిన విజయములవల్ల ఏర్పడిన నూతన యుద్ధరంగతంత్రమును గూర్చి పసిఫిక్కు యుద్ధమండలిలో జనరలు మాకార్థరుగారు చర్చించిరి.

న్యూజిలాండుప్రతినిధి యగు జాన్‌గారిట్లు చెప్పిరి:—

పసిఫిక్కు యుద్ధరంగమునందు మనము నిరుత్సాహము జెందవలసిన అగత్యముగాని నిర్భయముగా విజయోత్సాహమును ప్రకటించవలసిన పరిస్థితిగాని ఏర్పడలేదు. మన శత్రువులు చాలా మొండిపట్టుదలతో పోరాటంటకు సిద్ధముగానున్నారు. నౌకల పప్పయి విషయంలో మున్ముందు శుభసూచనలు కన్పించగలవు.

ఫుడు గ్రెయిను కంట్రోలర్లు

పి. వి. మాధవరావుగారు డివిజనలు ఆఫీసరు చిత్తూరులోను ఆర్. ఎన్. ఎతిరాజులు నాయుడుగారు రాణిపేటలోను ఫుడు గ్రెయిను కంట్రోలర్లుగ నియమింపబడిరి.

డిప్టీ కలక్టరులమార్పు:—సి. లక్ష్మీనారాయణ శాస్త్రిగారు తాళిల్లారు ఉత్తరఆర్కాటులోను, మెహీ ఉద్దిను ఖానుగారు నెల్లూరు తాళిల్లారు బళ్లారి డిప్టీ కలక్టరుగను నియమింపబడిరి.

జె. జె. పాన్నయ్యగారు ఉత్తర ఆర్కాటు నుండి విశాఖపట్నం జిల్లా లాండులక్విజిషను డిప్టీ కలక్టరుగ నియమింపబడిరి.

కార్పొరేషను ఉపాధ్యాయులు

తీసివేయరాదని ప్రభుత్వము అభిప్రాయము

మదరాసు, జూన్ 17:—

మదరాసు కార్పొరేషను పాఠశాలలందు 1941 డిశంబరులో 49,827 మంది విద్యార్థులుండేవారు. ఈ వత్సరం మార్చిపరికి విద్యార్థుల సంఖ్య 18000 లకు, ఏప్రిలు పరికి 9300 లకు తగ్గిపోయింది. అందుచే సుమారు 200 ఉపాధ్యాయులకు జూను 1 వ తేదీనుండి అధికారులు ఒక నెల నోటీసుయిచ్చి పని నిలిపివేయదలచిరి. ఆక్టింగు వారిని గత మార్చి 13 నుండి నిలిపివేసిరి. తిరిగి పరిస్థితులు భాగుపడితే సీనియారిటీని బట్టి ఉద్యోగాలిస్తామని తెలిపిరి.

ఈసూచనను ప్రభుత్వంవారు విచారించియిష్టపడలేదని తెలియుచున్నది. ఉపాధ్యాయులను తీసివేయరాదని ప్రభుత్వంవారు ఉత్తరువు చేయుదురని తెలియుచున్నది.

ప్రభుత్వగ్రాంటులు పుచ్చుకొనుచున్న పాఠశాలలలోగూడ ఉపాధ్యాయులను తీసివేయరాదు. తీసివేసినచో గ్రాంటులు నిలిపివేయబడు నని ప్రభుత్వంవారు త్వరలో కూదింతు రని తెలియుచున్నది.

ఆంధ్ర స్వరాజ్యపార్టీ కార్యవర్గ సమావేశము

గుంటూరు, జూన్ 17:—

ఆంధ్రరాష్ట్ర స్వరాజ్యపక్ష ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వి. పున్నయ్యశాస్త్రిగారిట్లు వ్రాయుచున్నారు:—

ఆంధ్రరాష్ట్ర స్వరాజ్యపక్ష కార్యనిర్వాహకసభ 21-6-42 తేదీన సాయంత్రం 4 గంటలకు బాపట్లలో సమావేశమై 8 వ ఆంధ్రరాష్ట్ర స్వరాజ్యపక్ష మహాసభ జరుపు ఏర్పాట్లు గురించిన్నీ, ఆంధ్రరాష్ట్రములో వివిధజిల్లా శాఖలు స్థాపించుటగురించిన్నీ విచారించెదరు.

రాకపోకలు

మదరాసు, జూను 18:—

ఎ. డబ్ల్యు. డిక్సనుగారు, కొచ్చిను దివాను నేడుదయం వచ్చిరి.

నేడు బర్మా రక్షణార్థులు 200 మంది మదరాసు వచ్చిరి.

మదరాసు ధరలు

వేరుసెనగ

చెన్నపురి, జూన్ 18

(581 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)	
మెషిన్ పప్పు ఆఫీసురకం	41-0-0
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనలు గలది 1-కి) వెల చెక్కురకం	89-0-0 90 0-0
ఎక్సెల్లర్	97-0-0
పెంకాయనూనె 88 పౌనలుగల డబ్బా 1-కి	12-8-9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనలు గలది 1-వ రకం	119-0-0 120-0-0

చక్కెర

ప్యారీ యస్. యఫ్. ఓ. ఆర్.

నెల్లికుప్పం	32.2-6

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూన్ 18:—12 30 గం॥

పవరను 1-కి (టోకుధర)	37-6 0
పవరను 1 కి చిల్లరధర)	37 8 0
మింటుబార్ గోల్డు తు॥ 1-కి (రెడి)	48 12.0
గోల్డుసూపా తులము 1-కి	48 4 0
నీమవెండి తులము 100-కి (రెడి)	83 12 0
వెండి ,, (వాయి)	81-8-0
వెండి తులం 1-కి	0-14.0

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, జూన్ 17:—

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపువేళకు ధరలీ క్రిందివిధముగా ఉన్నవి:—

		రు. అ. పై
బోంబే	(జూలై-ఆగస్టు)	183 12 0
ఉమ్రా	(జూలై)	160 8 0
బెంగాల్	(జూలై)	156 8-0
బోంబే అత్యధికధర	(జూలై-ఆగస్టు)	185-4-0
,, అత్యల్పధర	(జూలై-ఆగస్టు)	182-8-0

దూదిధర ప్రతికూల యుద్ధవార్తలవల్ల మందంగా ప్రారంభమై మరింత తగ్గెను. కాని తరువాత కొంత హెచ్చి లాభనిర్ణయంవల్ల మరొకమారు తగ్గి ముగింపువేళకు తక్కువలో నిలుకడతో నుండెను.

బొంబాయి పంటలు

బొంబాయి, జూన్ 17

అవిశె/గింజలు	(సెప్టెం)	రూ 7-15 8
వేరుసెనగలు	(ఆగస్టు)	రూ 57 2 0

(అ. పై

విశేషమైన భద్రతగల బిడ్డల ఆహారము

Glaxo గ్లాక్సో

వైద్యప్రపంచము చే ఆమోదింపబడినది.

యుద్ధపు పూర్వధరలే ఉంచబడినవి.

ది జనరల్ అష్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.,

స్థాపితము: 1907. అజ్మీరు.

బోనస్ అత్యధికము

ఆస్తులు ఒక కోటికి మించినవి

పాలసీయములు అతిత్వరగా పరిష్కరింపబడును

యావజ్జీవితం 22½% సంవత్సరం ఎండోమెంటు 18%

ఆకర్షణీయమగు నవీనపద్ధతులు

ఎక్స్టెండెడ్ ఇన్‌షూరెన్సు

అసమాన వ్యయోజనము.

వివరములకు:—

బ్రాంచి మేనేజరు, ఉత్తర చిత్రల్ వీధి, మధురై.

బ్రాంచి మేనేజరు, ఆర్గనైజింగు సెక్రటరీ, హుబ్లీ, బేలూరు.

3 వ రోడ్డు, చామరాజపేట, బెంగుళూరుసిటీ.

బ్రహ్మదత్తుగారు, బి. ఎస్‌సి, ఎల్ ఎల్. బి, ఎఫ్. ఎస్. ఎస్. (లండన్.) జనరల్ మానేజరు, అజ్మీరు.

దేశీయ యుద్ధదళమువారు

హెచ్. ఆర్. హెచ్.

ది డ్యూక్ ఆఫ్ గ్లౌసెస్టర్ గారికి

స్వాగతమిచ్చుచున్నారు.

గ్రేట్ బ్రిటనున్నూ తోడి మిత్రమండలియున్నూ ఈ యుద్ధమునుండి భారతదేశము క్షేమముగా బైటపడవలెనని కృతనిశ్చయులై యున్నారనుట కిదే నిదర్శనము.

భారతదేశీయ యుద్ధదళనిర్మాణమునకు తోడ్పడుడు.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.